**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana సంపుటి: 1, సంచిక: 241 volume: 1, Issue: 241 మంగళవారం 31 మార్చి 2026 పేజీలు : 8 వెల : 3.00

PRINTED: HYDERABAD PUBLISHED, KARIMNAGAR CMD&EDITOR: BHUPATHI SANTHOSH


## బూత్ స్థాయిలో బలోపేతమే విజయ రహస్యం: మోదీ




**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా పార్టీ బలోపేతంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కీలక దిశానిర్దేశం చేశారు. క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమై ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, ముఖ్యంగా బూత్ స్థాయిలో పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దాలని బీజేపీ కార్యకర్తలకు సూచించారు. అస్సాం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన 'మేరా బూత్ సబ్‌సే మజబూత్ సంవాద్' కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నమో యాప్ ద్వారా జరిగిన ఈ కార్యక్రమంలో అస్సాంలో బీజేపీ-ఎన్డీయే కూటమి విజయంపై మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యకర్తలు చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, ప్రజల నుంచి వస్తున్న అభిప్రాయాలతో ప్రచారాన్ని మరింత బలోపేతం చేయవచ్చని చెప్పారు. రాష్ట్రంలో కూటమికి విస్తృత మద్దతు ఉందని తెలిపారు. అస్సాంలో గతంలో నెలకొన్న అస్థిర పరిస్థితులను గుర్తు చేసిన మోదీ, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. భారతీయ జనతా పార్టీ పాలనలో శాంతి, సుస్థిరత నెలకొన్నాయని, అభివృద్ధి వేగం పెరిగిందని పేర్కొన్నారు. చిన్న పొరపాటు జరిగినా రాష్ట్రం మళ్లీ వెనుకబాట పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో తప్పుడు ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రధాని సూచించారు. ముఖ్యంగా ఏఐ సాంకేతికతతో రూపొందించే నకిలీ వీడియోలు ప్రజలను తప్పుదారి పట్టించే అవకాశం ఉందని తెలిపారు. ఇలాంటి వాటిని గుర్తించి ప్రజలకు నిజాంశాలను వివరించడం కార్యకర్తల బాధ్యత అని చెప్పారు. గత ప్రభుత్వాలపై విమర్శలు చేస్తూ, తిరుగుబాటు సంస్థలు, విద్యార్థి సంఘాలతో సరైన ఒప్పందాలు కుదుర్చడంలో కాంగ్రెస్ విఫలమైందని మోదీ ఆరోపించారు. దాంతో రాష్ట్రంలో దీర్ఘకాలం అశాంతి నెలకొన్నదని అన్నారు. ప్రస్తుతం శాంతి వాతావరణం నెలకొనడం అభివృద్ధికి దోహదపడుతోందని తెలిపారు. అస్సాంలో 126 సభ్యుల అసెంబ్లీకి ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి. ప్రస్తుత అసెంబ్లీలో బీజేపీకి 64 మంది సభ్యుల బలం ఉండగా, కూటమి భాగస్వామ్య పార్టీలతో కలిపి మెజారిటీ కొనసాగుతోంది. ఈ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తుకు కీలకంగా మారనున్నాయి.

## రాష్ట్రపతి భవన్‌లో ఎంపీలకు అల్పాహార విందు



**న్యూఢిల్లీ:** దేశ రాజధానిలోని రాష్ట్రపతి భవన్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ద్రౌపది ముర్ము బీహార్, ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ-కాశ్మీర్, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ రాష్ట్రాలకు చెందిన పార్లమెంట్ సభ్యులకు అల్పాహార విందు ఇచ్చారు. ఈ కార్యక్రమం రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో జరిగింది. ఎంపీలతో రాష్ట్రపతి సౌహార్దపూర్వకంగా మాట్లాడి, వివిధ అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నట్లు సమాచారం. దేశంలోని విభిన్న ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులను ఒక వేదికపైకి తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ సమావేశం నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాంతీయ సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. ప్రత్యేకంగా ఉత్తర, ఈశాన్య రాష్ట్రాలకు చెందిన ఎంపీలతో రాష్ట్రపతి సంభాషణ జరపడం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రాంతీయ అభివృద్ధి, ప్రజల అవసరాలపై అవగాహన పెంపు లక్ష్యంగా ఈ సమావేశం కొనసాగింది. రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన ఈ అల్పాహార సమావేశం పరస్పర సంబంధాలను బలోపేతం చేయడంలో కీలకంగా నిలిచింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో వివిధ రాష్ట్రాల మధ్య సమన్వయం పెంపుకు ఇది దోహదపడుతుందని భావిస్తున్నారు. ఇలాంటి సమావేశాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని, ప్రజాప్రతినిధులతో నిరంతర సంప్రదింపులు కొనసాగించడం ద్వారా పరిపాలనలో సమగ్రత సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు.

## గల్ఫ్‌లో భారతీయుల భద్రతపై ఆందోళన



**కువైట్ సిటీ:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఇరాన్ - ఇజ్రాయెల్ యుద్ధం ఇప్పుడు ఇతర గల్ఫ్ దేశాలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది. తాజాగా కువైట్‌లోని కీలక విద్యుత్, నీటి శుద్ధీకరణ ప్లాంట్‌పై జరిగిన డ్రోన్ దాడిలో ఒక భారతీయ కార్మికుడు మృతి చెందడం ఆందోళన కలిగిస్తోంది. కువైట్ విద్యుత్, నీరు, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖకు చెందిన ప్రధాన ప్లాంట్‌లోని సర్వీస్ భవనాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ దాడి జరిగినట్లు అధికారులు తెలిపారు. డ్రోన్ నేరుగా భవనాన్ని ఢీకొనడంతో కంట్రోల్ రూం తీవ్రంగా దెబ్బతింది. ఈ ఘటనలో అక్కడ విధులు నిర్వహిస్తున్న భారతీయ టెక్నీషియన్ ప్రాణాలు కోల్పోగా, మరికొంతమంది గాయపడ్డారు. ఈ దాడి కారణంగా కువైట్‌లోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడింది. అత్యవసర సిబ్బంది మరమ్మతులు చేపట్టగా, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఈ పరిణామాలతో యుద్ధం కేవలం రెండు దేశాలకు పరిమితం కాకుండా యూఏఈ, బహ్రెయిన్ వంటి గల్ఫ్ దేశాలకు విస్తరిస్తోంది. దీంతో మొత్తం ప్రాంతం అస్థిరతలోకి వెళ్లే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న భారతీయుల భద్రతపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటివరకు సుమారు 8 మంది భారతీయులు ఈ యుద్ధ ప్రభావంతో ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ఇటీవల యూఏఈలో జరిగిన దాడిలో ఒకరు మరణించగా, ఇప్పుడు కువైట్‌లో మరో ఘటన చోటుచేసుకోవడం భారత కుటుంబాలను ఆందోళనకు గురిచేస్తోంది.

## చెరువుల పునరుద్ధరణకు ఆధునిక యంత్రం ప్రారంభం




**హైదరాబాద్:** నగరంలోని చెరువుల పునరుద్ధరణ, నీటి వనరుల సంరక్షణకు ప్రభుత్వం మరింత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పీవీ మార్గ్‌లోని సంజీవయ్య పార్క్ సమీపంలో హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలో తీసుకొచ్చిన అధునాతన ఎక్స్‌కవేటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, చెరువుల అడుగుభాగంలో పేరుకుపోయిన పూడికను తొలగించడం, డ్రెడ్జింగ్ పనులు నిర్వహించడం, కట్టలను బలోపేతం చేయడం వంటి కీలక పనుల్లో ఈ యంత్రం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. నగరంలో చెరువులను పునరుద్ధరించడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడమే లక్ష్యమన్నారు. నీటి కలుపు మొక్కల తొలగింపు, బురద, శిథిలాల తొలగింపు వంటి పనులను వేగంగా నిర్వహించేందుకు ఈ యంత్రం సహాయపడుతుందని మంత్రి వివరించారు. పాత చెరువులను పునరుద్ధరించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. కూకట్‌పల్లి నాలా, సరస్సులు వంటి ప్రాంతాల్లో ఈ యంత్రాన్ని వినియోగించి నీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచనున్నట్లు తెలిపారు. నగరంలో వరద సమస్యలను తగ్గించడంలో కూడా ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. పండుగల సమయంలో గణేశ, దుర్గా విగ్రహ నిమజ్జనం, బతుకమ్మ, ఛత్ పూజ వంటి సందర్భాల్లో చెరువులను శుభ్రంగా ఉంచేందుకు ఈ యంత్రం ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. ప్రతి షిఫ్ట్‌కు నైపుణ్యం గల సిబ్బందిని నియమించి యంత్రాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తామని, నగర అభివృద్ధి పనుల్లో సాంకేతికతను విస్తృతంగా వినియోగిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

## భూ వివాదంపై రాజకీయ దుమారం



**హైదరాబాద్:** రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో భూ వివాదం రాజకీయ రంగు దాల్చింది. కాంగ్రెస్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు ఆయన కుమారుడిపై భూ కబ్జా ఆరోపణలు చేస్తూ బీఆర్ఎస్ నేతలు తీవ్ర విమర్శలు గుప్పించారు. బాధితులు సతీష్ షా కుటుంబానికి అండగా నిలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం మీడియాతో మాట్లాడింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ, 1960 నుంచి సతీష్ షా కుటుంబం ఆ భూమిని కలిగి ఉందని తెలిపారు. గత 60 సంవత్సరాలుగా అదే కుటుంబం పేరుమీద భూమి కొనసాగుతోందని, ప్రస్తుతం దాని విలువ సుమారు రూ. 1400 కోట్లకు చేరుకుందని చెప్పారు. ఈ విలువైన భూమిపై మంత్రి కన్ను పడిందని, భూమిని డెవలప్‌మెంట్‌కు ఇవ్వాలని ఒత్తిడి తెచ్చారని కేటీఆర్ ఆరోపించారు. ఇవ్వకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరించారని తెలిపారు. అయితే బాధిత కుటుంబం భూమిని అమ్మడానికి లేదా అభివృద్ధికి ఇవ్వడానికి నిరాకరించిందని పేర్కొన్నారు. దీంతో అక్రమ చర్యలకు పాల్పడినట్లు ఆరోపిస్తూ, రెవెన్యూ అధికారుల ద్వారా దొంగ సర్వేలు చేయించి బాధితులను వేధించారని విమర్శించారు. భూమిని స్వాధీనం చేసుకుంటామని బెదిరించడంతో పాటు, గుండాలతో కలిసి గోశాల, కాంపౌండ్ గోడలను కూల్చివేశారని ఆరోపించారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేసిన పోలీస్ అధికారిని కూడా బదిలీ చేశారని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి మధ్య ఉన్న అనుబంధంతోనే ఈ చర్యలు జరుగుతున్నాయని విమర్శించారు. ఇలాంటి అన్యాయాలకు గురైన వారు ముందుకు రావాలని, వారికి పార్టీ మరియు న్యాయపరంగా పూర్తి సహకారం అందిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. మంత్రి పొంగులేటిని వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ గవర్నర్‌ను కలవనున్నట్లు తెలిపారు.

## త్రివిధ దళాల సంయుక్త విన్యాసం 'ద్వీప్ శక్తి' విజయవంతం



**న్యూఢిల్లీ:** భారత తీర ప్రాంతాలు, ద్వీపాల రక్షణను మరింత బలోపేతం చేసే దిశగా త్రివిధ దళాలు సంయుక్తంగా నిర్వహించిన 'ద్వీప్ శక్తి' విన్యాసం విజయవంతంగా ముగిసింది. మార్చి 24 నుంచి 28 వరకు జరిగిన ఈ అత్యాధునిక సైనిక విన్యాసంలో భారత సైన్యం, భారత నౌకాదళం, భారత వైమానిక దళం సమన్వయంతో పాల్గొన్నాయి. ఈ విన్యాసంలో తీర ప్రాంత రక్షణ, ద్వీపాల భద్రత, అత్యవసర ప్రతిస్పందన సామర్థ్యాలను పరీక్షించారు. సంయుక్త దళాలు అమ్ఫిబియస్ దాడులు, సముద్ర ఆధిపత్య ఆపరేషన్లు, క్లిష్టమైన బీచ్ ల్యాండింగ్ వ్యూహాలను విజయవంతంగా అమలు చేశాయి. ఈ విన్యాసం ద్వారా త్రివిధ దళాల మధ్య సమగ్ర కార్యాచరణ పద్ధతులు మరింత మెరుగుపడ్డాయి. టాక్టిక్స్, టెక్నిక్స్, ప్రొసీజర్లను సవరించి భవిష్యత్తు సవాళ్లకు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. దేశ సముద్ర సరిహద్దులు, ద్వీపాల భద్రతను కాపాడడంలో ఈ విన్యాసం కీలకంగా మారనుంది. బహుళ రంగాల్లో సమన్వయంతో పనిచేసే సామర్థ్యాన్ని ఈ కార్యక్రమం మరింత బలోపేతం చేసింది. భారత సాయుధ దళాలు అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ దేశ భద్రతకు కట్టుబడి ఉన్నాయని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సంయుక్త విన్యాసాలు నిర్వహిస్తూ సైనిక శక్తిని మరింత పెంపొందించనున్నట్లు పేర్కొన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడాలి...

**-సిపిఐ రాష్ట్ర నాయకులు కె యేసు రత్నం...**

**నిజాంపేట్ సర్కిల్, మార్చ్ 30(మన వార్త ప్రతినిధి రాజు)**బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్ సర్వే నెంబర్ -103, 109 ప్రభుత్వ స్థలాన్ని కబ్జా నుండి కాపాడాలని మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా ప్రజా వానిలో పాల్గొని అడిషనల్ కలెక్టర్ విజేయంద్ర రెడ్డి కీ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు కె. యేసు రత్నం, సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ సర్వే నెంబర్ -103 ప్రభుత్వ స్థలంలో తప్పు పత్రాలతో అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు అని అన్నారు.



అలాగే నిజాంపేట్ సర్వే నెంబర్ - 109 ప్రభుత్వ స్థలంలో కొంత స్థలం కబ్జా చేసి తప్పుడు పత్రాలతో అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు అని అన్నారు . అదేవిధంగా మున్సిపల్ పర్మిషన్ లేకుండా అదనపు అంతస్థులు ఎలాంటి పర్మిషన్ లేకుండా కడుతున్నారు అని వారు గుర్తు చేశారు .కనుక పై అక్రమ నిర్మాణాలను పరిశీలించి ప్రభుత్వ భూమిని కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరేందర్ ప్రసాద్, సుజాత, రమ దేవి తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీనగర్‌లో కరాటే బెల్ట్ గ్రేడింగ్ కార్యక్రమం ఘనంగా



**మన వార్త ప్రతినిధి:** ఎం. రమేష్, కూకట్‌పల్లి 30-03-2026, సోమవరం నాడు బాలాజీనగర్ డివిజన్‌లోని× గవర్నమెంట్ జెడ్‌పిహెచ్ హై స్కూల్‌లో కరాటే డో బెల్ట్ గ్రేడింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ ధృవపత్రాలను మాధవరం ఎమ్మెల్యే శ్రీ మాధవరం కృష్ణారావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను అభినందిస్తూ క్రమశిక్షణ, క్రీడా ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శ్రీ పి. బాబు రావు, శ్రీ తూము శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, అంబటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్ షెడ్డు నిర్మాణానికి భూమి పూజ...

**-సర్పంచ్ మల్లు గారి పద్మ నరసాగౌడ్ పాలకవర్గం ...**

**మన వార్త ప్రతినిధి/గంభీరావుపేట మండలం** గంభీరావుపేట మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్ షెడ్డు కుభూమి పూజ నిర్వహించారు దాదాపు రెండు సంవత్సరాల నుండి కూరగాయల మార్కెట్ షెడ్డు లేక కూరగాయలు అమ్మేవారు చాలా ఇబ్బందులు పడ్డారు ఎండ అనగా వాన అనక వారు తడుస్తూ ఎండలో ఎండుతూ నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని గ్రహించి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ ఉప సర్పంచ్ పాలకవర్గం కలిసి వ్యాపారస్తులకు ప్రజలకు ఇబ్బంది కలగకూడదని షెడ్డు నిర్మాణాన్ని ఏర్పాటు చేశారు ఈరోజు భూమి పూజ అనంతరం సర్పంచ్ మల్లు గారి పద్మ మాట్లాడుతూ ఉపాధి హామీ 10 లక్షలు గ్రామపంచాయతీ నిధులు ఐదు లక్షలు మొత్తం 15 లక్షలు రూపాయలతో మార్కెట్ షెడ్ నిర్మాణం స్థానిక నాయకులు కలిసి భూమి పూజ ప్రారంభించారు ఈ పాలకవర్గం వచ్చిన తర్వాత గంభీరావుపేట లో వార్డులన్నీ మరియు వార్డ్ మెంబర్లు సర్పంచ్ ఉప సర్పంచ్ చాలా చొరవ తీసుకొని వేగవంతంగా పనులు ప్రారంభిస్తున్నారు ఈ మార్కెట్ యార్డ్ షెడ్డునిప్రారంభిస్తున్నందుకు ప్రజలందరూ ఆనందిస్తున్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# డిగ్రీ విద్యార్థులకు కంప్యూటర్ పైన సర్టిఫికెట్ కోర్సు



**మన వార్త ప్రతినిధి గంభీరావుపేట** ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల గంభీరావుపేటలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో కంప్యూటర్ విద్యార్థులకు మరియు నాన్ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు సర్టిఫికెట్ కోర్సును ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తప్పకుండా MS word, MS eIcel, power point PPT వంటి వాటిని పూర్తిగా నేర్చుకోవాలని సూచించారు ఏ రంగంలో రాణించాలన్న కంప్యూటర్ పరిజ్ఞానం తప్పకుండా ఉండాలని అన్నారు. కంప్యూటర్ అధ్యాపకులు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం డిజిటల్ టెక్నాలజీ రంగంలో కంప్యూటర్ యొక్క ఆవశ్యకత చాలా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం ప్రభాకర్, డాక్టర్ వై ఆంజనేయులు డాక్టర్ జె శ్రవణ్ కుమార్, పాక ధర్మపురి, వి వాణి, డాక్టర్ ఆది విష్ణు, డాక్టర్ కేవీ బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్, సుచరణ్, రవీందర్, శంకర్, దీపిక, భార్గవి, రమ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి ని సద్వినియోగం చేసుకోండి...


**-తహశీల్దార్ రజనీకుమారి...**

**రామాయంపేట మార్చి 30 ( మన వార్త ప్రతినిధి )**ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని




మండల ప్రజలు సద్వినిగం చేసుకోవాలని ప్రజల సౌకర్యార్థం కోసమే మండల కేంద్రాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తహసిల్దార్ రజని కుమార్ తెలిపారు. రామాయంపేట మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రజావాణిలో రెండు దరఖాస్తులు రావడం జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణిలో రెండు దరఖాస్తులు రావడం జరిగిందని మండలంలోని అధికారులు పాల్గొనడం జరిగిందని ప్రజల సౌకర్యార్థం కోసమే మండల కేంద్రాల్లో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ప్రజలు అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఏ సమస్యలు ఉన్న ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# సిరిసిల్ల బార్ అసోసియేషన్ ఎన్నికలు..



**-ఓటు హక్కు వినియోగించిన సుదగోని శ్రీనాథ్ గౌడ్...**

**ఇల్లంతకుంట,మార్చి 30 (మన వార్త ప్రతినిధి);**రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించిన సిరిసిల్ల బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అడ్వకేట్,ఇల్లంతకుంట మండల మాజీ వైస్ ఎంపీపీ సుదగోని శ్రీనాథ్ గౌడ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన న్యాయవాదులు తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతుందని తెలిపారు.

# రామయంపేట ను నియోజకవర్గంగా ప్రకటించాలి....

**-కాంగ్రెస్ నాయకుల భారీ ర్యాలీ....**

**-తహసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు....**

**రామాయంపేట మార్చి 30( మన వార్త ప్రతినిధి )** రామాయంపేట నియోజకవర్గానికి ఒక గొప్ప చరిత్ర ఉందని ఈ నియోజకవర్గంలో గెలిచిన అంజయ్య ముఖ్యమంత్రి కావడం జరిగిందని,రామాయంపేటకు పూర్వ వైభవం రావాలంటే నియోజకవర్గం కావాలని రామాయంపేట నియోజకవర్గం అయితేనే మరింత అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ చైర్మన్ లావణ్య నాగరాజు అన్నారు, రామాయంపేటను నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు రామాయంపేట తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. రామాయంపేట, నిజాంపేట మండలాలకు చెందిన నాయకులు ప్రజలు ర్యాలీగా తరలివచ్చి వినతిపత్రం అందజేశారు. ఈ ర్యాలీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి మొదలుకొని రామాయంపేట పట్టణ పురవీధుల గుండా నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ కొనసాగించారు,ఈ



సందర్భంగా రామాయంపేట మున్సిపల్ చైర్పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు మాట్లాడుతూ రామాయంపేట నియోజకవర్గంగా ఉ న్నప్పుడు ఇక్కడ పోటీచేసి అంజయ్య రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన చరిత్ర రామాయంపేటకు ఉందన్నారు. గతంలో కొన్ని కారణాలవల్ల నియోజకవర్గం కోల్పోవడం జరిగిందన్నారు. రామాయంపేట నియోజకవర్గం కోసం కలుస్కట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఉ ందన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే రోహిత్ రావు తో పాటు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు మద్దతు సంపూర్ణంగా ఉందన్నారు. అనంతరం మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి మాట్లాడుతూ ఘన చరిత్ర కలిగిన వామాయంపేట నియోజకవర్గం అప్పటి నాయకుల లోపం వల్లే కోల్పోయిందన్నారు. ఇప్పుడు డీ లిమిటేషన్ లో భాగంగా నియోజకవర్గ ఏర్పాటుకు సానుకూల వాతావరణం కనిపిస్తుంది అన్నారు. రామాయంపేట నియోజకవర్గం ఏర్పాటుకు అందరి ముందుకు రావాలని ఎమ్మెల్యే రోహిత్ రావు తో పాటు మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు సానుకూలంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ లావణ్య నాగరాజు గుప్తా, వైస్ చైర్మన్ నవనీత గణేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అమరసేనారెడ్డి, రామాయంపేట నిజాంపేట మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో పాటు మున్సిపల్ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన సర్పంచ్ మల్లు గారి పద్మ



**మన వార్త ప్రతినిధి /గంభీరావుపేట మండలం** గంభీరావుపేట మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్, ఉప సర్పంచ్ కమలాక ర్ రెడ్డి, మరియు వార్డు సభ్యుల పాలకవర్గం ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు డాక్టర్ బొప్ప సాగర్M.B.B.S DNB గారిచే నిర్వహించడం జరిగింది , గంభీరావుపేట మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరానికి మల్లు గారి పద్మ గారు రిబ్బన్ కట్ చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆనారోగ్య సమస్యలు విష జ్వరాలు ఆర్థోపెడిక్ సమస్యలు వేధిస్తున్నాయని ఇంకా అనేక అనారోగ్య సమస్యలు వాటిల్లకుండా ఉన్నట్టు జాగ్రత్తగా యొక్క ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని సర్పంచ్ మల్లు గారి పద్మ గారు వివరించారు, ముఖ్యంగా ఎండలు ఉష్ణోగ్రత పెరుగుతున్న సందర్భంగా వృద్ధులు పిల్లలు తగు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉందని ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి గారు వ్యాఖ్యానించారు,GENERAL MEDICINE మేనేజర్ వెంకటేష్ సిబ్బంది నవీన్ పవన్ అరుణ చామంతి నజియా మరియు ఇతర సిబ్బందికులు పాల్గొన్నారు, మరిన్ని సేవలకైవరలక్ష్మి హాస్పిటల్ ముస్తాబాద్ కొత్త బస్టాండ్ పోలీస్ స్టేషన్ రోడ్ సంప్రదించి సేవలను సద్వినియోగం చేసుకోగలరు,

# సిద్ధార్ధ పాఠశాలలో చదరంగం సంబరం...

**-విద్యార్థుల మేధస్సు మెరిపించిన పోటీలు...**

**కరీంనగర్,మార్చి 30 (మన వార్త ప్రతినిధి);**భగత్‌నగర్‌లోని సిద్ధార్థ పాఠశాలలో నిర్వహించిన అంతర్గత చదరంగం పోటీలు విద్యార్థుల ఉత్సాహంతో కళకళలాడాయి. ఆదివారం జరిగిన ఈ పోటీల్లో 80 మంది విద్యార్థులు పాల్గొని తమ అసాధారణ మేధాశక్తి, ఏకాగ్రతతో ఆకట్టుకున్నారు. ఒక్కో కదలికలో తెలివితేటలు ప్రదర్శిస్తూ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ చదరంగం క్రీడ విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచన,సహనం,ఏకాగ్రతను పెంపొందించే సాధనమని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడే ఈ క్రీడను ప్రతి ఒక్కరూ అభ్యసించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. కరీంనగర్‌కు చెందిన పలువురు విద్యార్థులు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో చదరంగం క్రీడాకారులుగా ఎదుగుతున్నారని పేర్కొంటూ,వారిని తీర్చిదిద్దడంలో కృషి చేస్తున్న జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు కంకటి కనకయ్య, సీనియర్ కోచ్ కంకటి అనూప్ కుమార్ సేవలను ప్రశంసించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ డెమోక్రటిక్ చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి,సీనియర్ కోచ్ కంకటి అనూప్ కుమార్,కరీంనగర్ డెమోక్రటిక్ చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శులు తాటిపెల్లి సతీష్ బాబు,కంకటి సుజన్ కుమార్,చీఫ్ ఆర్బిటర్ మార్క అనిల్,కోచ్‌లు తరుణ్,అభిరామ్,రేవిక్, పృథ్వి,విశాల్,బి.జీవన్,ఆర్.నరేన్ తదితరులు,క్రీడాకారులు,తల్లిదండ్రులు,పాఠశాల యాజమాన్యం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# అనంతారం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహణ...

**-సోదరభావంతో జీవించాలని అధికారుల,నాయకుల పిలుపు...**

**ఇల్లంతకుంట,మార్చి 30 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామంలో సోమవారం పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అధికారులు,నాయకులు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరూ సోదర భావంతో కలిసి మెలిసి జీవించాలని సూచించారు. సమాజంలో ఎక్కడా అంటరానితనం,అసమానతలు లేకుండా ప్రతి మనిషి సమానమే అనే భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామంలో కుల వివక్షకు తావులేకుండా చూడాలని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్,గ్రామ పరిపాలన అధికారి రాజు,అట్రాసిటీ జిల్లా సభ్యుడు పశువుల బాలరాజు,ఉప సర్పంచ్ కదం జయంత్,గ్రామ పంచాయితీ కార్యదర్శి మారుతి,ఏఎస్ఐ సయ్యద్ ఫసిద్దిన్,వార్డు సభ్యులు మల్యాల రాజశేఖర్,సాయిలు,లక్ష్మి,లావణ్య,రమేష్,అంగన్వాడీ టీచర్లు మంగవ్వ,వెంకటవ,గ్రామ ప్రజలు, గ్రామపంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన ఆశ వర్కర్లు....



**చిన్న శంకరంపేట మార్చి 30( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో చేగుంట మెదక్ రహదారిపై ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను సిఐటి ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు దగ్ధం చేశారు, తమ న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడికి వెళ్ళగా ఎక్కడికక్కడ అరెస్టు చేసి నిర్బంధం చేశారని ఆరోపించారు, ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు తెలిపారు, ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు, ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు రేణుక,వనీత, సంతోష, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకుడు గంజి నారాయణ లేనిలోటు తీర్చలేనిది

**-సంస్మరణ సభలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం...**

**మధిర,మార్చి30( మన వార్త):** ప్రజాహితం కోరుకొని అందుకోసం అనునిత్యం శ్రమించేవారు అరుదుగా ఉ



ంటారని అలాంటి వ్యక్తుల్లో గంజి నారాయణ ఒకరు అని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం అన్నారు.మధిర పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంజి నారాయణ సంస్కరణ సభ ఆదివారం శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన చైర్మన్ సుజాత రామనాథం,టిడిపి ఖమ్మం జిల్లా కన్వీనర్ డా.వాసిరెడ్డి రామనాథం,ఇతర నేతలతో కలిసి గంజి నారాయణ చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ సుజాత మాట్లాడారు.ప్రజాసేవకు అంకితమై ప్రజల కష్టాలు, ఇబ్బందులు తీర్చేందుకు నిరంతరం శ్రమించిన వ్యక్తి గంజి నారాయణ,అలాటి ప్రజానాయకున్ని మధిర ప్రాంతం కోల్పోవడం బాధాకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో మధిర మున్సిపల్ వైస్ చైర్మన్ కోనదని కుమార్, కౌన్సిలర్ యన్నం కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు దోర్నాల వెంకట రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పొడగింపు ఏప్రిల్ 2 వరకు అవకాశం

**-ఎల్కతుర్తి ఎంపీడీవో ఎన్. విజయకుమార్....**

**ఎల్కతుర్తి మార్చి 30 మన వార్తా ప్రతినిధి** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని మండల ప్రజా పరిషత్



కార్యాలయంలో ఎంపీడీవో ఎన్. విజయకుమార్ తెలిపారు తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్, హైదరాబాద్ ద్వారా 2025-26 ఎస్సీ యాక్షన్ ప్లాన్ కింద వివిధ ఆర్థిక సహాయ పథకాల కోసం దరఖాస్తుల గడువును పొడగించినట్లు వెల్లడించారు.ముందుగా నిర్ణయించిన గడువు 24.03.2026 కాగా, దీనిని ఇప్పుడు 02.04.2026 వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంఘం చైర్మన్ ప్రకటించారు.ఈ పథకాల కింద బ్యాంకు అనుసంధానంతో:రవాణా రంగంలో ఈవీ టూ వీలర్, ఈవీ త్రీ వీలర్ వాహనాలువ్యవసాయ పథకాల కింద సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ యూనిట్లుకోసం దరఖాస్తు చేసుకోవచ్చు.అర్హతలు: వ్యవసాయేతర పథకాలు: 21 50 సంవత్సరాలు వ్యవసాయ పథకాలు: 2160 సంవత్సరాలు వార్షిక ఆదాయం:గ్రామీణ ప్రాంతం: రూ.1,50,000 లోపుపట్టణ ప్రాంతం: రూ.2,00,000 లోపుసోలార్ పంప్ సెట్లకు కనీసం 2 ఎకరాల భూమి ఉండాలిప్రాధాన్యత: జొమాటో, స్విగ్గీ, రాపిడో వంటి సంస్థల్లో పనిచేసే గిగ్ కార్మికులకు ఈవీ వాహనాల పథకంలో ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.అవసరమైన పత్రాలు:ఆధార్ కార్డు రేషన్ కార్డు కుల & ఆదాయ ధృవీకరణ పత్రాలు (మీసేవ)డ్రైవింగ్ లైసెన్స్ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోదివ్యాంగులైతే సదరం సర్టిఫికేట్ దరఖాస్తు విధానం: అర్హులైన అభ్యర్థులు 02.04.2026 లోపు ఆన్లైన్ ద్వారా:tsobmms.cgg.gov.in లేదా సమీప మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులుసూచించారు.హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల పరిధిలోని ఎస్సీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# అశ్వ వాహనంపై ఊరేగుతున్న బెజ్జంకి లక్ష్మీనరసింహస్వామి



**బెజ్జంకి,మార్చి 30(మన వార్త ప్రతినిధి )** సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండలంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. సోమవారం సందర్భంగా స్వామివారి ఉత్సవమూర్తులను అశ్వ వాహనంపై గ్రామంలోని ప్రధాన వీధుల గుండా వైభవంగా ఊరేగింపుగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులు అందించి, కొబ్బరికాయలు కొడుతూ స్వామివారికి భక్తిపూర్వకంగా స్వాగతం పలికారు.గ్రామం అంతా భక్తి పరవశంతో నిండిపోయింది.భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# తెలుగు వెలుగు ఉగాది మహానంది అవార్డు అందుకున్న కొత్తూరి స్వామి



**కొడిమ్యాల: మార్చి 30 మన వార్త ప్రతినిధి** జగిత్యాల జిల్లా కొడిమ్యాలకు చెందిన కొత్తూరి స్వామి గత 30 సంవత్సరాలుగా సామాజిక సేవా రంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు 2026 తెలుగు వెలుగు ఉగాది మహానంది జాతీయ పురస్కారమును నిర్వాహకులు పూర్ణ చంద్ర ఆచార్యులు పొడి చిట్టి విష్ణువర్ధన్, రాజ్ కుమార్, నటులు ఆర్ ఎస్ నంద చేతుల మీదగా అందుకున్నారు

# కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి దరఖాస్తుల స్వీకరణ



**ఎల్కతుర్తి మార్చి 30 మనవార్త ప్రతినిధి** హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ఇటీవలే మండల స్థాయి పదవులను రద్దు చేసి విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా ఇనగాల వెంకటరామ్ రెడ్డి ఆదేశాల మేరకు నూతన నియామకాలకు దరఖాస్తులను ఆహ్వానించిన సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవికి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల అబ్జర్వర్లు పెద్ది వెంకటనారాయణ గౌడ్ అశోక్ ముఖర్జీ సమీక్షలో అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి మొత్తం 20 మంది అభ్యర్థులు తమ దరఖాస్తులను సమర్పించారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి ఎవరికి కేటాయించినా పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ ఐక్యంగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.అలాగే రాబోయే ఎంపిటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో మండలంలో కాంగ్రెస్ జెండాను ఎగరవేయడం లక్ష్యంగా తీసుకుని సమిష్టిగా కృషి చేస్తామని అబ్జర్వర్లకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ స్థాయి నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**ఎల్కతుర్తి మార్చి 30 మన వార్తా ప్రతినిధి** హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై అసెంబ్లీలో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు తీవ్రంగా ఖండిస్తూ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పరిస్థితిని ఉద్రిక్తంగా మార్చారు. వెంటనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఆయనను పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో మండల అబ్జర్వర్ పెద్ది వెంకట్ నారాయణ గౌడ్ అశోక్ ముఖర్జీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజి మాజీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాజీ సొసైటీ డైరెక్టర్ ముప్పు మహేందర్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజిత్ రెడ్డి మాజీ మండల ప్రధాన కార్యదర్శి గూడేల్లి నవీన్ కుమార్ మాజీ యూత్ మండల అధ్యక్షులు హింగే శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోజి రెడ్డి రావుల రమేష్ ముప్పు శ్రీను అంబాల స్వామి శనిగరపు వెంకటేష్ డాక్టర్ బుల్లెపోగు రమేష్ అంబాల రమేష్ గోడిశాల అర్జున్ గౌడ్ మాజీ వార్డ్ మెంబర్స్ వినయ్ గౌడ్ అంబాల యువరాజ్ కోరే పున్నాం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీసేవ సేవలను తెలుసుకున్న తెలంగాణ మోడల్ పాఠశాల విద్యార్థులు...



**చిన్న శంకరంపేట మార్చి 30( మన వార్త ప్రతినిధి)** ఇంటర్న్‌షిప్ కార్యక్రమంలో భాగంగా సోమవారం చిన్న శంకరంమల మండల కేంద్రంలోని తెలంగాణ మాటలు పాఠశాల విద్యార్థులు మండల కేంద్రంలోని మీసేవ కేంద్రానికి వెళ్లి మీ సేవలో అందించే డిజిటల్ సేవలు, వివిధ రకాల ధృవీకరణ పత్రాల పొందే విధానం, పన్నుల చెల్లింపులు, డేటా ఎంట్రీ ప్రక్రియ, గురించి వివరించారు విద్యార్థులు సాంకేతిక అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మీసేవ కేంద్రాల వద్ద అందిస్తున్నటువంటి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాల గురించి తెలుసుకోవడం అదేవిధంగా మీసేవ ద్వారా అందుతున్న సేవలను తెలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని, మీసేవ ద్వారా ఆన్లైన్లో తెలువని విషయాలను కూడా తెలుసుకోవడం జరిగిందని విద్యార్థులు తెలిపారు.

# మిట్ట ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి విరాళం...



**పెబ్బేరు.మార్చి30 (మన వార్త ప్రతినిధి)**పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీశ్రీ మిట్ట ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధి కొరకు సోమవారం ధర్మకారి శంకర్ వారి తండ్రి బాలరాజు జ్ఞాపకార్థం ఆలయ కమిటీ సభ్యులకు 10వేల 116 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ధర్మకారి శంకర్ మాట్లాడుతూ... ఆంజనేయస్వామి మా ఇంటి దేవుడు ఆంజనేయ స్వామిని మా ఇంటి సభ్యులు అందరమూ కొలుస్తామని ఆయన అన్నారు.ఆలయ అభివృద్ధికి ముందుండి పనిచేస్తానని అభివృద్ధిలో భాగంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు గౌని బుచ్చారెడ్డి ఆధ్వర్యంలో ధర్మకారి శంకర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు ఆలయ అర్చకులు. గురురాజాచార్యులు నవీన్ వేదమంత్రాలతో ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో హనుమంతు రెడ్డి,లక్ష్మీకాంతరెడ్డి,సాయి రెడ్డి,పురుషోత్తం రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి,కోటేష్, శ్యాం లాల్,శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణిలో దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి...

**-వివిధ ప్రాంతాల ప్రజల నుండి 30 అర్జీలను స్వీకరణ...**

**-సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 30** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్



లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లతో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 30 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. అందులో రెవిన్యూ శాఖ 25 , జిల్లా గ్రామీణ అభివృద్ధి 2 , హౌసింగ్ 2 , మున్సిపాలిటీ ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ , జెడ్పీ సి.ఈ.ఓ శోభారాణి , జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అతివేగంతో బైకును ఢీకొన్న కారు వాహనదారునికి తీవ్రంగా గాయాలు



**పెబ్బేరు.మార్చి30(మన వార్త ప్రతినిధి)**పెబ్బేరు మున్సిపాలిటీకి చెందిన బత్తుల కృష్ణ భార్య వరలక్ష్మి ఇద్దరు బైక్ పై పెబ్బేరు నుంచి కల్వరాల గ్రామానికి పుట్టచిర ఫంక్షన్ కు వెళుతుండగా కిష్టారెడ్డిపేట ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ముందల స్విఫ్ట్ డిజైర్ కారు నంబర్ (TS06FC1728)అతివేగంతో బైక్ను ఢీకొట్టడం వల్ల వాహనదారునికి తలకు కాలుకు బలమైన గాయాలు కావడంతో అంబులెన్స్ సహాయంతో వనపర్తికి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు డాక్టర్ల సూచన మేరకు కర్నూల్ హాస్పిటల్ కు తరలించి ప్రస్తుతం అమీలియా హాస్పిటల్ లో చికిత్స అందిస్తున్నట్లు బాధితుడి కుటుంబ సభ్యులు తెలియజేశారు

# గొల్లపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల ను బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అందే సురేష్ పంపిణీ




**ఎల్లారెడ్డిపేట మార్చి 30 :(మన వార్తా ప్రతినిధి)** ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగినది లబ్ధిదారుల పేర్లు పిట్ల రాజవ్వ,భర్త రాజయ్య 24500,రూ“లు, కొండ ప్రమీల భర్త నారాయణ, 5500,రూ“లు, మారేపు మానసవీణ సన్నాఫ్ తిరుపతి, 18,000 రూ “లు, ఆలకుంట రాజు సన్నాఫ్ బోడ రాజయ్య, 9000,రూ“లు, అందే నరసవ్వ సన్నాఫ్ రాములు, 6000 రూ“ లు లి మొత్తం 63,000 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, వార్డు సభ్యులు గంతుల సత్తయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు పాశం దేవరెడ్డి, పెంజర్ల నారాయణ,యాదవ్,కొండ ఆంజనేయులు గౌడ్, పొన్నవని రాజు, అందె బాలయ్య, దొంత మనోహర్, అందె చంద్రం, దాసరి సతీష్, గడ్డమీది సాయిచెందు,బండి హరికృష్ణ, అందె శ్యామ్, సుందర్, మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొని శాసనసభ్యులు కేటీ రామారావు కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# స్వయం ఉపాధి శిక్షణ సంస్థను ప్రారంభించిన జిల్లా కలెక్టర్...

**-ఉపాధి అవకాశాలను యువత మహిళలు సద్వినియోగం చేసుకోవాలి...**

**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 30** యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామీణ ప్రాంత



యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో , కెనరా బ్యాంకు సహకారంతో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థను సోమవారం రోజు భువనగిరి పట్టణ కిసాన్ నగర్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువత , మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఆర్ఎస్ఈటిఐ ద్వారా అందిస్తున్న వివిధ నైపుణ్య శిక్షణల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని తెలిపారు. శిక్షణ అనంతరం స్వయం ఉపాధి కార్యక్రమాలు ప్రారంభించేందుకు బ్యాంకుల ద్వారా అవసరమైన సహకారం అందించ బడుతుందని అన్నారు. జిల్లా గ్రామీనాభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డి మాట్లాడుతూ సెల్‌ఫోన్ సర్వీసింగ్ , ఫోటోగ్రఫీ & వీడియోగ్రఫీ , ఎలక్ట్రికల్ హోమ్ వైరింగ్ , ప్లంబింగ్ , టైలరింగ్ , డ్రెస్ డిజైనింగ్ , బ్యూటీ పార్లర్ మేనేజ్‌మెంట్ , కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్ వంటి వివిధ కోర్సులు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. గ్రామీణ యువత కు ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు ఇటువంటి శిక్షణా కేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఈటిఐ డైరెక్టర్ కిషన్ భుక్య , డివిసనల్ మేనేజర్ పంకజ్ , యల్.డి.యం మాటూరి వంశీ, డి.పి.యం శ్రీనివాస్ , జే.డి.యం రాజు మరియు బ్యాంకు ప్రతినిధులు శిక్షణార్థులు పాల్గొన్నారు.

## సిద్ధిపేట జిల్లాలో ఉపాధి హామీ జాబ్ కార్డుల తొలగింపు వివాదం లబ్ధిదారుల ఆందోళన

**-ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బాధితులు- విచారణకు విచ్చేసిన అధికారులు..**



**బెజ్జంకి,మార్చి 30(మన వార్త ప్రతినిధి)** సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకం లబ్ధిదారులు అన్యాయానికి గురయ్యారు. గ్రామంలోని పలువురు లబ్ధిదారుల జాబ్ కార్డులను “చనిపోయిన వారు”గా నమోదు చేసి అధికారులు తప్పుగా తొలగించిన ఘటన వెలుగులోకి వచ్చింది.ఈ విషయంపై బాధితులు గత సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్‌లో దరఖాస్తు సమర్పించారు. ఫిర్యాదుపై స్పందించిన అధికారులు గ్రామాన్ని సందర్శించి విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా పీఆర్డీఏ శ్రీనివాస్ గౌడ్, పి ఆర్ డి సురేష్, ఎంపీడీఓ ప్రవీణ్, ఏపీవో రాములు, టిఏ నవీన్ తదితరులు గ్రామానికి చేరుకుని బాధితుల నుండి వివరాలు సేకరించారు. జాబ్ కార్డులను ఎవరు తొలగించారో వివరాలు తెలియజేయాలని గ్రామస్తులు కోరారు.అధికారులు స్పందిస్తూ తొలగించిన జాబ్ కార్డులను మళ్లీ పునరుద్ధరించి లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు.బాధితులు తమ డిమాండ్లను వెల్లడిస్తూ, జాబ్ కార్డులను యథావిధిగా పునరుద్ధరించడంతో పాటు ఉపాధి హామీ పనులను వెంటనే పునఃప్రారంభించాలని కోరారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## వేసవిలో ఉపశమనం కోసం కలెక్టరేట్‌లో ఉచిత అంబలి కేంద్రం ప్రారంభం



**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం (మన వార్త) మార్చ్ 30** తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం (టీఎన్జీఓ) జిల్లా శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఉచిత అంబలి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం ప్రారంభించారు. వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని ఉద్యోగులకు ఉపశమనం కల్పించేందుకు వీలుగా తాగునీటితో పాటు ఉచితంగా అంబలి పంపిణీకి చొరవ చూపడం అభినందనీయమని టీఎన్జీఓ సంఘాన్ని అభినందించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎన్జీఓ ప్రతినిధులు కృషి చేస్తూ, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయం అని అన్నారు. కలెక్టరేట్ ఉద్యోగులతో పాటు వివిధ పనుల కోసం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయానికి వచ్చే వారికి ప్రస్తుత వేసవిలో అంబలి కేంద్రం ఉపశమనాన్ని అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్షుడు సుమన్, కార్యదర్శి శేఖర్, రాష్ట్ర నాయకుడు గైని గంగారాం తదితరులు పాల్గొన్నారు

## కోడి కూతకు ముందే ట్రాక్టర్ల మోత..

**- రాజకీయ వొత్తిల్లలో అధికారులు...**

**జమ్మికుంట, మార్చి 30( మన వార్త ప్రతినిధి):**కోడి కూతకు ముందే ట్రాక్టర్ల మోతతో పట్టణ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.ఎలాంటి ఆధారాలు,అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా రోజు రోజుకు ఎక్కువయ్యింది.తెల్లవారు జామునే కోడి కూత కుయక ముందే ఇసుక ట్రాక్టర్లు రాయ్ రాయ్ మంటూ మోత పెడుతూ వరుసగా వెళ్తున్నాయి.డ్రైవర్లు చెవిలో హియర్ ఫోన్ పెట్టుకొని పాటలు వింటూ అధికవేగంతో ఇసుక ట్రాక్టర్లు నడుపుతున్నారు.ఉదయమే కల్లాపు చల్లుతున్న మహిళలు భయాందోళనకు గురవుతున్నారు.అతివేగం అజాగ్రత్తగా వెళ్తున్నారు.అదుపు తప్పి పైకి దూసుకోస్తే ఎంటి పరిస్థితి అని భయపడుతూ ప్రాణాలు అరచేతిలో పట్టుకుని వాకిళ్ళు శుభ్రం చేసుకుంటూ కళ్లాపు చల్లుతున్నారు.ఇసుక రవాణా నియంత్రణకు చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినా ఫలితం లేకుండా పోతుంది.లైసెన్స్ లేకుండా, ట్రాక్టర్లు కు నంబర్ ప్లేట్లు లేకుండా ఇసుక రవాణా జరుగుతున్నా రాజకీయ వొత్తిల్లకు అధికారులు తలవంచుతునట్లు విమర్శలు తలెత్తుతున్నాయి.ఒకేసారి పదుల సంఖ్యలో ఇసుక ట్రాక్టర్లు వెళ్తుండటంతో పోలీసులపై అనుమానాలు కలుగుతున్నాయని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.పేరుకు మాత్రం ఒక ట్రాక్టర్ ను పట్టుకొని,రెండు ట్రాక్టర్లను వదిలిపెడుతున్నట్లు సైతం విమర్శలు వస్తున్నాయి.డ్రైవర్లకు సంకేతాలు ఇస్తూ ట్రాక్టర్ల వెనకాల యజమానులు వెళ్తున్నారు.ప్రమాదాలు జరగరగక ముందే గట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




## అనాధలకు ఆత్మీయతను అందిస్తున్న ఆర్ కె ఫౌండేషన్ వృద్ధాశ్రమం

**-ఫౌండేషన్ సేవలు ఎంతో అభినందనీయం కౌన్సిలర్ ధారా నాగార్జున..**

**-ఆర్ కె ఫౌండేషన్ వృద్ధాశ్రమానికి నిత్యవసర సరుకులు అందించిన చింతల శీను...**

**మధిర, మార్చి 30( మన వార్త ):**వృద్ధులకు సురక్షితమైన ఆశ్రయం, ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం ఆత్మీయతను అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న మధిర ఆర్ కె ఫౌండేషన్ వృద్ధాశ్రమం సేవలు ఎంతో అభినందనీయం అని మధిర మున్సిపల్ కౌన్సిలర్ ధారా నాగార్జున అన్నారు.ఆదివారం ఆర్ కె ఫౌండేషన్ వృద్ధాశ్రమానికి మధిర పట్టణానికి చెందిన చింతల శ్రీను ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు కౌన్సిలర్ నాగార్జున చేతులమీదుగా వృద్ధాశ్రమానికి అందించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ నాగార్జున మాట్లాడుతూ, ఆర్ కె ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులు, వికలాంగుల ఒంటరితనాన్ని దూరం చేస్తూ,సామాజిక భద్రత మానసిక ప్రశాంతతను కల్పించడంలో ఆర్ కె ఫౌండేషన్ నిర్వాకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి కృషి అభినందనీయం అని అన్నారు.ఫౌండేషన్ అందించే సేవలు చింతల శ్రీను వంటి ఎందరికో వారి సేవలు స్ఫూర్తిని ఇస్తున్నాయని అన్నారు.దోర్నాల రామకృష్ణ దంపతులు ఆర్ కె ఫౌండేషన్ స్థాపించి వారి జీతం మొత్తం సమాజ సేవకు వినియోగించడం గొప్ప విషయమని కొనియాడారు.




## ఆశా వర్కర్ల నిరసన రాస్తారోకో...




**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 30** అక్రమ లాఠీ చార్జి కేసులను ఖండించాలని ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. శనివారం రోజు సిఐటియు ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ ప్రిన్స్ చౌరస్తా వద్ద అసెంబ్లీ సమావేశాల సందర్భంగా తమ సమస్యలు పరిష్కరించాలని అసెంబ్లీ వద్దకు వెళ్లి ఆశ వర్కర్లను నాయకులను అక్రమంగా లాఠీచార్జి కేసులు పెట్టడం నిరసిస్తూ రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేస్తామని ఫిక్స్ వేతనం నిర్ణయించి అనుకూలంగా వేతనాలు చెల్లిస్తామని కార్మిక చట్టాలు అమలు చేస్తామని, పని ఒత్తిడి తగ్గిస్తామని, ఇన్సూరెన్స్ సౌకర్యం లాంటి సమస్యలు పరిష్కారం చేస్తామని, చెప్పి అధికారం లోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయమని..అడిగితే లాటి దెబ్బలు అక్రమ కేసులు పెట్టడం సరైన విధానం కాదని గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయక పోతే కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమాలు చేసి ఇంటికి పంపించినది గుర్తుకు చేసుకోవాలని ఆశ వర్కర్ల సమస్యలు కార్మిక వర్గం సమస్యలు పరిష్కారం చేయకపోతే ఈ ప్రభుత్వానికి గత ప్రభుత్వం గతగా తప్పదని ఇది గుర్తుతెరిగి ఆశా వర్కర్లకు న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని అక్రమంగా పెట్టిన అక్రమంగా నాయకుల పైన ఆశ వర్కర్ల పైన పెట్టిన కేసులు ఎత్తి వేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఆశ తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కసగుని లలిత , నాయకులు నామల జమున, రంగ సంతోష, జ్యోతి, ఐలమ్మ, పుష్ప, పావని, సుజాత, సుజాత, సంతోష, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే చాన్సే లేదు



**ఎల్లారెడ్డిపేట మార్చి 30 :(మన వార్తా ప్రతినిధి )**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ రాష్ట్రంలో ప్రతి పక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అన్నారు, ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఆరెల్లి రవళి సాయి పవిత్ర మహేష్ చిన్న సుజాత సంజీవరెడ్డి, అక్క పెల్లి గ్రామంలో మందాటి సంగీత తిరుపతి యాదవ్ మందాటి భార్గవి అన్వేష్ యాదవ్ జిన్నా రాజేశ్వరి మైసయ్య, రాచర్ల బొప్పాపూర్ లో నారాయణ పద్మ భర్త సంతోష్ ల నూతన గృహాలను ఏఎంసి చైర్మన్ షేక్ సబేర బేగం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ లు బాపురెడ్డి మాదాసు స్రవంతి బాబు ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి రిబ్బన్ కత్తిరించి సోమవారం ప్రారంభోత్సవం చేశారు,ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు రైస్ మిల్లులు పెట్రోల్ బంకులు సూపర్ మార్కెట్లు బస్సులు వివిధ పరిశ్రమలను నేల కోల్పుతున్నాడని వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తున్నారని ఆయన అన్నారు, ప్రజలు అడగకముందే సీఎం రేవంత్ రెడ్డి నేడు ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీ గురించి నోరు తెరిచే ప్రశ్నే లేదని అసెంబ్లీ మనం చూస్తున్నామన్నారు రాష్ట్రంలో అభివృద్ధి పనులుగాని సంక్షేమ పథకాలను గాని అమలు చేస్తున్నారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతిష్టాత్మకంగా ఇండ్లు లేని నిరుపేదల కోసం నియోజకవర్గానికి 3700 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందని సిరిసిల్ల నియోజకవర్గంలో ఈ నెలాఖరు వరకు 1000 ఇందిరమ్మ ఇళ్ళను ప్రారభించుకోబోతున్నామన్నారు, రెండవ విడత కూడా నియోజకవర్గానికి 3700 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని అని ఆయన చెప్పారు, పేదలను అక్కున చేర్చుకొని గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వమే పేదల ప్రభుత్వమని ఆయన గుర్తు చేశారు, రైతన్నలను గీతన్నలను నేతన్నలను మహిళలను మైనార్టీలను 10 సంవత్సరాల కాలంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సాహెబ్ ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ గౌస్ భాయ్ చేపూరి రాజేశం వంగ గిరిధర్ రెడ్డి కొండాపురం శ్రీనివాస్ రెడ్డి మర్రి శ్రీనివాస్ రెడ్డి పాతూరి భూపాల్ రెడ్డి బండారి బాల్రెడ్డి గుర్రపు రాములు కటికే రవి జంకె లచ్చిరెడ్డి జంకె జనార్ధన్ రెడ్డి మందాటి దేవేందర్ యాదవ్ గణపతి నాయక్ గ్రామ శాఖల అధ్యక్షులు భూమిరెడ్డి పద్మా రెడ్డి మండే శ్రీనివాస్ యాదవ్ షకీల్ జనార్ధన్ సోషల్ మీడియా ప్రతినిధి ఇలియాస్ బాబా తదితరులు పాల్గొన్నారు,

## జిల్లా విద్యాధికారిచే ధర్మ టీచర్స్ యూనిటీ క్యాలెండర్ ఆవిష్కరణ.....



**వేములవాడ మార్చి 30 (మన వార్త )** రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి కార్యాలయంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి ధర్మ టీచర్స్ యూనిటీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ని ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అందరికీ నాణ్యమైన విద్యను అందించడానికి, ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ధర్మ టీచర్ యూనిటీ జిల్లా కన్వీనర్ సంపతి రమేష్ మాట్లాడుతూ విద్యను ప్రజాస్వామ్యీకరించాలనే నినాదంతో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రెండు సంవత్సరాల క్రితం ధర్మ టీచర్స్ యూనిటీ ఆవిర్భవించిందని దీనిని ఉపాధ్యాయ లోకం ఆదరించాలని కోరారు. జిల్లా కో కన్వీనర్ గొట్టిముక్కుల శేఖర్ మాట్లాడుతూ ఈ సంఘం విద్యాభివృద్ధికి కృషి చేయడమే కాకుండా పాఠశాలల్లోని సమస్యలను, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ టీచర్స్ యూనిటీ సలహాదారు మారంపల్లి రాజయ్య, కో కన్వీనర్ మల్యాల రామస్వామి మరియు అశోక్ పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో రైతు మృతి...

**-వీర్నపల్లిలో విషాదం...**



**ఎల్లారెడ్డిపేట మార్చి 30 : (మన వార్త ప్రతినిధి)** విద్యుత్ ఘాతంతో మృతి చెందిన విశాదకర సంఘటన వీర్నపల్లి మండల కేంద్రంలో సోమవారం జరిగింది, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వీర్నపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన జంగం అంజయ్య ( 54 ) సిపిఐ ఏంఎల్ జనశక్తి పార్టీలో మిల్టెంట్ గా పని చేశారు అనంతరం పోలీసులకు లొంగిపోయారు అనంతరం సిపిఐ రైతు విభాగం జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్నారు స్థానికంగా వ్యవసాయ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు, సోమవారం మధ్యాహ్నము పంట పొలానికి వెళ్లి అంజయ్య ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురయ్యాడని కొందరు అంటుండగా మరికొందరు గుండెపోటు తో విద్యుత్ వైర్ పై పడిపోయి మరణించి ఉండవచ్చునని మరికొందరు అంటున్నారు అటుగా వెళ్లిన రైతులు కొన ఊపిరితో ఉండడాన్ని గమనించి 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు, అప్పటి కే అంజయ్య మృతి చెంది ఉన్నట్లు 108 సిబ్బంది నిర్ధారించారు, మృతుడికి భార్య పుష్పలత ఒక కుమారుడు జీవన్, కుమార్తెలు మౌనిక అన్నపూర్ణ అనిత లున్నారు,, మృతదేహాన్ని చూసి భార్య కూతుర్లు బంధుమిత్రులు శోక సముద్రమయ్యారు దీంతో వీర్నపల్లి మండల కేంద్రంలో విషాదం చోటుచేసుకుంది, సౌత్ ఆఫ్రికాలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్న కొడుకు జీవన్ తండ్రి అంజయ్య మరణించిన విషయం తెలుసుకొని వీర్నపల్లికి వచ్చేదాకా మృతదేహాన్ని ఫ్రీజర్ లో భద్రపరచనున్నట్లు బంధుమిత్రులు తెలిపారు, వీర్నపల్లి ఎస్సై లక్ష్మణ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు,

## పురపాలక సంఘం 2026-27 బడ్జెట్ సమావేశం...

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 30** పురపాలక సంఘ కార్యాలయం యందు ఉదయం 11గంటలకు కౌన్సిల్ హాలు యందు స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి అధ్యక్షతన , జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , జిల్లా అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు , వైస్- చైర్మన్ పోతంశెట్టి మంజుల , మున్సిపల్ కమీషనర్ వై. కొండల రావుల ఆధ్వర్యంలో కౌన్సిల్ యొక్క అత్యవసర సమావేశం 2026-27 సంవమునకు సంబంధించి బడ్జెట్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ కౌన్సిల్ మొదటి సమావేశమునకు విచ్చేసిన వారందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ కౌన్సిల్ సమావేశంను ప్రారంబించడం జరిగింది. అదే విధముగా శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యులు అందరు శుభాకాంక్షలు తెలియజేస్తూ , ప్రజలకు సేవ చేయడం గొప్ప అవకాశం అని అందరు కలిసి కట్టుగా పని చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇందులో మహిళ సభ్యులు ఎక్కువగా ఉండటం కూడా చాలా సంతోషకరంగా ఉందని , ఆదాయ వనరులను పెంచుకోవాలి , మున్సిపాల్టీకు వచ్చు పన్నులను పూర్తి స్థాయిలో వసూళ్ళు చేయాలని , సభ్యులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని వీలైనంత వరకు తమ సమస్యలు పరిష్కరించుటకు కృషి చేస్తామని హామి ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా వార్డులలో ప్రధానంగా కుక్కలు మరియు కోతుల సమస్యను కూడా పరిష్కరించుటకు గాను తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. (1):- ఆ తదుపరి ఏజెండా అంశాలలో పొందుపర్చిన మొత్తం 11 అంశములు చర్చించి అన్ని అంశములను ఆమోదించడం జరిగింది. ఇట్టి అత్యవసర సమావేశం అనంతరం బడ్జెట్ ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. (2):- ఇట్టి సమావేశములో 2025-26 సవరించిన బడ్జెట్ అంచనాలు మరియు 2026-27 సంవమునకు ప్రతిపాదించబడిన బడ్జెట్ అంచనాలు యొక్క అంశముల వివరములు ప్రస్తావించగా సమావేశములో పాల్గొన్న వార్డు సభ్యులు ఆమోదించడం జరిగింది.బడ్జెట్ అంచనాలు 2026-27...ప్రారంభ నిల్వ 5.24.875 , ఆదాయం 0.56.035 , మొత్తం నిల్వ 2.80.90 52 , వ్యయం 5.55.735 , ముగింపు నిల్వ .25.175 ఉండగా ఇట్టి పై బడ్జెట్ సమావేశానికి హాజరై రూ. 55.73 కోట్ల బడ్జెట్ను ఆమోదించి నందులకు గాను చైర్మన్ అందరికి ధన్యవాదములు తెలిపారు. తదుపరి వార్డు సభ్యులు తమ తమ వార్డులోని పలు సమస్యల విషయమై తగు సలహాలు సూచనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు , అధికారులు , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 36 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే...**

**రాజన్న సిరిసిల్ల మార్చి 30 (మన వార్త )**ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 36 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



## మెనూ కచ్చితంగా పాటించాలి....

**-కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**-ఎల్లారెడ్డిపేట మండలం దుమాల ఈఎంఆర్ఎస్ విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ...**

**ఎల్లారెడ్డిపేట, మార్చి 30: (మన వార్తా ప్రతినిధి)**విద్యార్థులకు మెనూ కచ్చితంగా పాటిస్తూ నాణ్యమైన భోజనం ఇవ్వాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలం దుమాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్) విద్యాలయంలో కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు, విద్యార్థుల కోసం సిద్ధం చేసిన ఆహార పదార్థాలు, తరగతి, వసతి గదులను పరిశీలించారు. మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఆదేశించారు. పరీక్షలకు విద్యార్థులు సిద్ధమవు తుండగా, కలెక్టర్ వారితో మాట్లాడి.. పలు సూచనలు చేశారు. విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.



## సమాజంలో పౌరులందరూ సమానమే సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ

**కల్వకుర్తి. మార్చి 30 మన వార్త ప్రతినిధి** తలకొండపల్లి మండలంలోనీ చీపునుంతల గ్రామం లో గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ అధ్యక్షతనపౌర హక్కుల సమావేశం నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథులులగా డిప్యూటీ తహసీల్దార్ సంతోష్,ఆర్.ఐ. శ్రీకాంత్, జిపిఓ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ సమాజంలో పౌరులు అందరూ సమానమే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం కులాలకు మతాలకు తావు లేకుండా ప్రజలందరూ సోదరా భావంతో సమ సమాజ్య అభివృద్ధికి తోడ్పాలని యువత అసంఘీక కార్యకలాపాలకు పాల్పడకుండా చక్కగా చదువుకోనీ సమాజానికి గ్రామానికి మంచి పేరు తేవాలని సూచించడం జరిగింది,గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ మాట్లాడుతూగ్రామంలో కుల వివక్షతకు తావులేకుండా గ్రామా అభివృద్ధికి అందరూ సహకరించాలని,ప్రతి ఒక్కరు సోదరా భావంతో అందరి కలసి మెలిసి ఉండాలని కోరారు,ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ గారు, గ్రామ పంచాయతీ కార్యదర్శి యాదగిరి జిపిఓ భాగ్యలక్ష్మి, ఉపసర్పంచ్ గుమ్మడి రాజు, తలకొండపల్లి మండల మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్, మాజీ సర్పంచ్ బండి రఘుపతి, వార్డు సభ్యులు వంకూరి శ్రీరాములు,గుమ్మడి శారదా, చినుకుంట్ల అజమ్మ, అల్వాల్ రెడ్డి, రాజు, అంగన్వాడీ టీచర్ అంజమ్మ, డీలర్ సుదర్శన్ గౌడ్ గ్రామ నాయకులు మల్లేష్, పెంటయ్య,, తిరుపతి రెడ్డి, చెన్న న్నకేశవులు, గ్రామస్తులు తతిదరులు పాల్గొన్నారు



## ఆపదలో ఉన్న నిరుపేద ఆర్యవైశ్యులకు అభయహస్తం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

**-చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడు అల్లంపల్లి శీను కుటుంబాలకు ఆర్థిక సహాయం...**

**కల్వకుర్తి. మార్చి 30 మన వార్తా ప్రతినిధి.**కల్వకుర్తి నియోజకవర్గం మున్సిపాలిటీకి చెందిన ఆర్యవైశ్య అల్లంపల్లి శ్రీను అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ విషయాన్ని ఆర్య వైశ్య సంఘం నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు & మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు వారి పిల్లల చదువుకు సహాయం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం కల్వకుర్తి మండలం అధ్యక్షులు గంధం ప్రసాద్, ఆర్య వైశ్య సంఘం జిల్లా నాయకుడు దాచపల్లి శ్రీనివాసులు,ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం దారమోని గణేష్ , ఐలా శేఖర్ గౌడ్, ఆర్య వైశ్య సంఘం నాయకులు పోల నరేష్, ఆకారం శివ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, ఇలా అన్నారు...**

**ఎల్లారెడ్డిపేట మార్చి 30 : (మన వార్తా ప్రతినిధి)** నిరుపేదలు మెరుగైన వైద్యం కోసం సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అన్నారు, ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్ని బాబు లు కలిసి కార్యాలయంలో పంపించేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వంగ గిరిధర్ రెడ్డి, ఎస్ కే సాహెబ్, నంది కిషన్, వంగ శ్రీకాంత్ రెడ్డి, ద్యాగం నారాయణ, గంట వెంకటేష్,గుర్రపు రాములు, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, మిరియాల కార్ చందు తదితరులు పాల్గొన్నారు.అల్మాస్ పూర్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులపంపిణి కార్యక్రమం గ్రామ సర్పంచ్ నాగెళ్ళి వెంకట్ రెడ్డి అధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. 1. సిరిసిల్ల సురేష్ 15000 2. నేరెళ్ల దివ్య 60000 3. సింగరేణి మల్లేశం 30500 4. తలారి లచయ్య 20000 రూపాయల చెక్కులని అందించటం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సొనవేని రాజయ్య,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెట్టిపల్లి బాలయ్య,మండల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేషన్ వూచ్చిడి పవన్ రెడ్డి,ఉప సర్పంచ్ కొర్రీ అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరిసిల్ల సురేష్,పోరెడ్డి చంద్రరెడ్డి లబ్ధిదారులు పాల్గొన్నారు




## ప్రజావాణి కి ఆరు దరఖాస్తులు..



**జమ్మికుంట, మార్చి 30( మన వార్త ప్రతినిధి):**తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తహశీల్దార్ , ఎంపీడీఓ, మునిసిపల్ కమీషనర్ తోపాటు మండల అధికారులు పాల్గొన్నారు. ప్రజావాణి కి 6 దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ వెంకట్ రెడ్డి తెలిపారు. అందులో 5 దరఖాస్తులు భూమి సమస్యలకు సంబంధించినవి, ఒకటి రేషన్ కార్డు సంబంధించిన సమస్యలు వచ్చినట్లు తెలిపారు. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కొడకండ్ల సబ్‌స్టేషన్ వద్ద విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల నిరసన



**గజ్వేల్, మార్చ్ 30 మన వార్త ప్రతినిధి** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామంలోని 400 కేవీ సబ్‌స్టేషన్ వద్ద విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులు భారీ ధర్నా నిర్వహించారు. తమ నిరసనలో భాగంగా సోమవారం నాడు సబ్‌స్టేషన్ ఆవరణలో వంటా-వార్పు కార్యక్రమం చేపట్టి ప్రభుత్వానికి తమ ఆవేదనను తెలియజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ విద్యార్హత ఆధారంగా తమకు ఏపీఎస్ఈబి రూల్స్ ప్రకారం కన్వర్షన్ ఇవ్వాలని విద్యుత్ యాజమాన్యాన్ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న తమ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ డిమాండ్లను నెరవేర్చాలని, లేనిపక్షంలో ఈ నెల 8వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగుతామని కార్మికులు హెచ్చరించారు. అప్పటివరకు తమ పోరాటం ఆగేది లేదని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జేఏసీ నాయకులు మెదక్ శ్రీకాంత్ రెడ్డి, కరుణాకర్, జయపాల్, మోహన్, రవి, రమేష్, యాదగిరి, చంద్రం, గోపాల్, జుబేర్ పాషా, హరీష్, నర్సింలు, కృష్ణమూర్తి, బాబు, కనకయ్య, స్వాతి తదితర కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ఐలం శివ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**కుకునూరు పల్లి మార్చ్ 30 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండల కేంద్రంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవ రథోత్సవం సందర్భంగా మాజీ సర్పంచ్ బోడపట్ల ఐలం శివ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శివ మాట్లాడుతూ అందరికీ శ్రీ సీతారామ చంద్రుల అనుగ్రహం ఉండాలని కోరుకుంటూ దాదాపు 20 సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,చుట్టుపక్క గ్రామాల వారు సుమారు రెండు వేల మంది భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటారని శ్రీ సీతారాముని దర్శించు కొని మొక్కులు తీర్చుకుంటారు అని కోరిన కోర్కెలు నెరవేర్చే కొంగుబంగారంగా ఈ ఆలయం విరాజిల్లుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లం కనుకవ్వ ఐలయ్య, ఉప సర్పంచ్ దొంతి సత్తయ్య, మాజీ సర్పంచి నరేందర్, పి ఎస్ సి చైర్మన్ అమరేందర్, మాజీ ఎంపీటీసీ భూములు గౌడ్, నాయకులు రఘుపతి, స్వామి, శ్రీను, పోశయ్య, బోడపట్ల ఐలయ్య, కొండలు , మల్లేశం బక్కని యాదగిరి, ఈగ బాలయ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కోహెడలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల దాడి



**కోహెడ మార్చి 30 (మన వార్త ప్రతినిధి )**ట్రాక్టర్ స్వాధీనం-కేసు నమోదు సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని నారాయణపూర్ గ్రామ శివారులో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. మోయ తుమ్మెద వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు తనిఖీలు చేపట్టగా, ఒక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు.పోలీసులను గమనించిన వెంటనే ట్రాక్టర్ వాగులోనే ఉండగా, దానిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ట్రాక్టర్ యజమాని వద్ద ఎటువంటి చట్టబద్ధ అనుమతులు లేవని తేలింది.స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్ (TS-36-T-7982, ట్రైలర్ TS-36-T-7983) యజమాని బండారీ రవిగా గుర్తించారు. వాహనాన్ని కోహెడ పోలీస్ స్టేషన్‌కు తరలించి, నిందితుడిపై కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై అభిలాష్ మాట్లాడుతూ, అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మహనీయుల జయంతి ఉత్సవాల పై సన్నాహక సమావేశం...




**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 30** మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తెలిపారు.సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ , డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా సన్నాహక సమావేశం జరిగింది. ముందుగా వివిధ సంఘాల నాయకుల ద్వారా వారి తెలియజేసిన సలహాలు , సూచనలను స్వీకరించారు. ఈ సమావేశానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతి ఉత్సవాలను ఒక పండుగ వాతావరణంలో జిల్లాలో ఏప్రిల్ 5 న బాబు జగ్ జీవన్ రామ్ జయంతి , ఏప్రిల్ -11న జ్యోతిబా పూలే , మరియు ఏప్రిల్ -14 డా,,బి. ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున వివిధ శాఖల సహకారంతో అనేక కార్యక్రమాలు నిర్వహించేందుకు అందరి సహకారంతో సామరస్యంగా ఉత్సవాలు నిర్వహించాలని అన్నారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. అవసరమైన మౌలిక వసతులు , భద్రతా ఏర్పాట్లు , పారిశుధ్య చర్యలు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కుల బేధం లేకుండా అన్ని కులాల నాయకులు ఈ ఉత్సవాల్లో పాల్గొని విజయంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి సాహితీ , భువనగిరి డీఎస్పీ రవీందర్ , ట్రాఫిక్ డీఎస్పీ ప్రభాకర్ రెడ్డి , ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ శ్యాం సుందర్ , వివిధ సంఘాల నాయకులు , ఎస్సీ సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొలంగూర్ లో రెండు ఇసుక లారీలు ఢీ..

**శంకరపట్నం:మార్చి30(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో సోమవారం ఉదయం రెండు ఇసుక లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో రెండు లారీల ముందు భాగం పాక్షికంగా దెబ్బతింది.వీణవంక మండలం నుండి ఇసుక లోడు చేసుకొని హైదరాబాద్ వెళుతున్న లారీ ఇసుక లోడింగ్ కొరకు హైదరాబాద్ నుండి వీణవంక మండలంలోని ఇసుక రీచ్ కు వస్తున్న లారీలు మొలంగూర్ గ్రామానికి రాగానే రాగానే డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల ఎదురెదురుగా ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.ఇసుక లారీల వల్ల గ్రామాల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని మితిమీరిన లారీల రాకపోకలతో రోడ్లన్నీ ధ్వంసం అవుతున్నాయని గ్రామస్తులు ఆగ్రహించారు.అయితే టీఎస్ ఎండీసీ చెప్పిన రూట్ మ్యాప్ ప్రకారం వీణవంక, జమ్మికుంట మండలాల్లో ఇసుక రీచ్ లలో ఇసుక నింపుకున్న లారీలు జమ్మికుంట వయా వరంగల్ మీదుగా హైదరాబాద్ వెళ్లాల్సి ఉంటుంది,కానీ డీజిల్,సమయం కలిసి వస్తుందని లారీ డ్రైవర్ లు రాంగ్ రూట్లో వచ్చి ప్రమాదాలకు కారణమవుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా ఇసుక లారీల రాకపోకలు అరికట్టాలని లేనియెడల ఆందోళన ఉధృతం చేస్తామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

## మృతుడి కుటుంబానికి గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చేయూత

**-గంప లక్ష్మయ్య ట్రస్టు ద్వారా 5000వేల ఆర్థిక సహాయం అందజేత. ..**

**కల్వకుర్తి.మార్చి 30 మన వార్తా ప్రతినిధి.**కడ్తాల్ మండలంలోని మక్త మాదారం గ్రామానికి చెందిన నింగ్యారి మైసయ్య గతకొంతకాలంగాఅనారోగ్యంతోబాధపడుతూ ఆదివారం సాయంత్రం నింగ్యారి మైసయ్య మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి మహబూబ్ నగర్ డిసిసిబి డైరెక్టర్,అమనగల్, కడ్తాల్ మండలాల పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్త కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.గంప లక్ష్మయ్య గుప్త చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేలఆర్థిక సహాయం అందించారు. గంప లక్ష్మయ్య ట్రస్టు ద్వారా మండలంలో మృతి చెందిన వారికి ఆర్థిక సాయం అందజేస్తూ వారికి భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపారు. ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మిదేవి నర్సింహా గౌడ్, ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బండి మంజుల చంద్రమౌళి, గ్రామ మాజీ సర్పంచ్ సులోచన సాయిలు, వార్డ్ సభ్యులు బండి సరిత నాగేష్, మర్ల రవీందర్, అర్కోటం స్వామి,కట్ల మల్లేష్, రావిచెడు మహేష్,దుర్గాని జంగయ్య, దుర్గాని నరేందర్, దుర్గాని నర్సింహా,నింగ్యారి రవీందర్, జి వి జి టీం నింగ్యారి కిషన్, సిద్ది గారి సురేష్, సిద్దిగారి దాసు కొప్పు శ్రీకాంత్, అక్యారి చందు, అదిరాల మహేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం



**ములుగు జిల్లా మార్చి 30 మన వార్త ప్రతినిధి** తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రివర్యులు- డా. ధనసరి అనసూయ(సీతక్క) ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులు-పైడాకుల అశోక్ సూచనల మేరకు అలాగే తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజసూర్య ఆలోచనల మేరకు జిల్లా కేంద్రంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ అధ్యక్షతన నిర్వహించినటువంటి సమావేశంలో భాగంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతస్థాయిలో తీసుకెళ్లాలని అలాగే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలని సూచించారు.రానున్న రోజుల్లో యూత్ కాంగ్రెస్ నాయకులకు సముచిత స్థానం దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి బండిగ రాకేష్ కృష్ణన్ అలాగే తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్ ఇంకా జిల్లా నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి అలాగే వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనగణనను సమర్థవంతంగా నిర్వహించాలి...

**-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించిన డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీకేరి...**


**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 30** జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియ సమర్థ వంతంగా నిర్వహించాలని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీకేరి అన్నారు.




సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు , జిల్లా జనగణన అధికారులతో జనగణన , ఇండ్ల గణన ప్రక్రియలు , మ్యాప్ తయారీ , ఎన్యుమరేటర్లు , సూపర్వైజర్ల నియామకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని , ప్రక్రియ నిర్వహణ , సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని , ప్రభుత్వ మార్గదర్శకాలకు అను గుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గణన చేయాలని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ పద్ధతి ద్వారాహొచేపట్టడం జరుగుతుందని , మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు జనగణనలో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని , కుటుంబాల వివరాలు పూర్తిగా నమోదు చేయబడతాయని , సన్నాహక పనులు మొదలు పెట్టాలని తెలిపారు. యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. చార్జెస్ (మండలాల) వారీగా ఎన్యుమరేటర్లు , సూపర్వైజర్ల నియామకం చేపట్టాలని , 300 ఇళ్లకు / 750-800 జనాభాకు ఒక ఎన్యుమరేటర్ ను నియమించాలని , ఎన్యుమరేటర్ బ్లాక్/హౌస్ లిస్టింగ్ బ్లాక్ తయారు చేయాలని , క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ జిల్లాలో జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు అధికారులు , సిబ్బంది సమన్వయంతో సక్రమంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మొదటి విడత ఇండ్ల గణన ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి జయమ్మ , ముఖ్య ప్రణాళిక అధికారి , జిల్లా జనగణన అధికారి వెంకటరమణ , జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్‌లో బీఎస్పీ బలోపేతం: పార్టీలోకి బీజేపీ కార్యకర్త చేరిక, నూతన కమిటీ ఎన్నిక



**మన వార్త ప్రతినిధి ముస్తాబాద్, మార్చి 30:** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని పీఏసీఎస్ (PACS) ఫంక్షన్ హాల్‌లో బహుజన సమాజ్ పార్టీ (BSP) ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు కొమ్మెట అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, బలోపేతంపై చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ ఇన్చార్జీలు దొడ్డె నమ్మన్న, ఎనగందుల వెంకన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో బహుజనుల రాజ్యమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.బీఎస్పీలో చేరిన బీజేపీ కార్యకర్తఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీకి చెందిన కార్యకర్త, బీసీ బిడ్డ దొమల రాజేంద్రప్రసాద్ బీఎస్పీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు. జిల్లా అధ్యక్షులు కొమ్మెట అశోక్ ఆయనకు నీలి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ముస్తాబాద్ మండల నూతన కమిటీ ఎన్నిక పార్టీ బలోపేతంలో భాగంగా ముస్తాబాద్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు:మండల కన్వీనర్: యెల్ల రవి,కో-కన్వీనర్: దొమల రాజేంద్రప్రసాద్,ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తామని, మండలంలో పార్టీ విజయానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి మహేష్, సిరిసిల్ల నియోజకవర్గ అధ్యక్షులు ఎడ్ల అరుణ్ కుమార్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొమ్మెట వేణు, నాయకులు కట్కూరి ప్రశాంత్, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాచర్ల గొల్లపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

**-కార్యక్రమాల్లో జిల్లా డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ చేతుల మీదగా చెక్కుల పంపిణీ ....**

**ఎల్లారెడ్డిపేట మార్చి 30 (మన వార్తా ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో జిల్లా డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ చేతుల మీదగా లబ్ధిదారులకు మార్కండేయ టెంపుల్ వద్ద పదిమంది లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్ రెడ్డి గాలం గుట్ట ఆంజనేయ స్వామి దేవాలయం అధ్యక్షులు గోగురి చిన్న శ్రీనివాస్ రెడ్డి, మార్కెటింగ్ డైరెక్టర్ మరి నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు చేపూరి రాజేశం గుప్తా, పందిళ్ళ నారాయణ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ పందిలా సుధాకర్ గౌడ్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎస్కే సాయబ్, ముద్రకొల్ల సాయి ప్రేమ్, అందె దేవరాజ్,గుర్రాల రాజిరెడ్డి, నరసింహారెడ్డి, తేజ, వంగ గిరిధారెడ్డి, నంది కిషన్, శ్రీకాంత్ రెడ్డి, గుర్రపు రాములు, గంట రమేష్ గౌడ్, చాంద్ భాయ్, లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగినది వారి యొక్క పేర్లు 1. పెంజర్ల పూజలు. 60 వేల రూపాయలు పెద్దూరి వంశీ 40 వేల రూపాయలు దండు రాములు. 47,500 బోయిని మల్లయ్య. 37,500 రాగం లక్ష్మి. 36 వేల రూపాయలు అందె దేవా వ్వ. 33, వేల రూపాయలు దాసర పు. భాగ్యలక్ష్మి. 14 వేల రూపాయలు కూరెల్లి దివ్య. 27,500 వీరికి అందజేయడం జరిగినది డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కి జిల్లా ఇన్చార్జ్ కేకే మహేందర్ కి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ కుటుంబ సభ్యుల తరఫున గ్రామస్తులు తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు




## ప్రజా ప్రభుత్వంలోనే ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్నాం

**-వెల్దండ గ్రామ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్...**

**కల్వకుర్తి మార్చ్ 30 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం లోని వెల్దండ మండల కేంద్రంలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకట గౌడ్ ఆధ్వర్యంలో ఇంద్రమ్మ ఇల్లుకు భూమి పూజ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రజాప్రభుత్వంలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నామని వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు.ఇందిరమ్మ ఇళ్లలో భాగంగా మండల కేంద్రంలోని మోత్కు పార్వతమ్మ కు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేసి ప్రారంభించడం జరిగిందని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి చొరవతో మంజూరు చేయిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్, కార్యదర్శి గిరి గౌడ్, వార్డు సభ్యులు మారేపల్లి మంజుల శ్రీను, ముదికొండ రమేష్, నాయకులు కొయ్యల పుల్లయ్య, తుంగ శ్రీను ,క్యాసరపు మల్లేష్, ఉడుత వెంకయ్య,జంగిలి ఆనంద్ , ఉడుత పరమేష్, డేవిడ్,మట్టమల్లేష్ ,రాజు,లింగం తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మ దేవాలయంలో చోరీ క్లూస్ టీం ఆధారంగా వివరాలు సేకరిస్తున్న పోలీసులు...



**చిన్న శంకరంపేట మార్చి 30( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండలం చందంపేట గ్రామంలోని పెద్దమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన హుండీలో నుండి నగదు దోచుకెళ్లిన సంఘటన చోటు చేసుకుంది, పెద్దమ్మ దేవాలయంలో గతంలో కూడా దొంగతనాలు జరిగాయి, విషయం తెలుసుకున్న గ్రామస్తులు దేవాలయం దగ్గరికి చేరుకొని హుండీని గమనించడంతో తాళాలు పగలగొట్టి ఉండడంతో హుండీలో ఉన్న నగదు దోచుకెళ్లినట్లు గుర్తించారు దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు, సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీమ్ ను పిలిపించి క్లూస్టిమ్ ఆధారంగా వివరాలు సేకరించారు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నిందితుని త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

## గోపాలపురం నుండి కొండగట్టుకు పాదయాత్ర నిర్వహించిన మాలాదారులు..



**చేగుంట మార్చి 30 ( మన వార్త ప్రతినిధి)**చేగుంట మండలం గోపాల్ పురం నుండి కొండగట్టు హనుమాన్ దేవాలయం వరకు పాదయాత్ర చేపడుతున్నట్లు చేగుంట మండల మాజీ వైస్ ఎంపీపీ మున్నూరు రామచంద్రం స్వామి తెలిపారు. ఆయనతో పాటు 16 మంది మాల ధరించి హనుమాన్ జయంతి వరకు కొండగట్టు హనుమాన్ దేవాలయం వరకు పాదయాత్ర పూర్తి చేయాలని సంకల్పంతో పాదయాత్ర చేపట్టినట్లు చేగుంట మాజీ వైస్ ఎంపీపీ మున్నూరు రామచంద్రం స్వామి తో పాటు హనుమాన్ మాలదారులు తెలిపారు.

## సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగపరుస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి..

**-ఆర్టిఐ రాష్ట్ర అధ్యక్షులు దొగ్గలి శ్రీధర్...**

**కరీంనగర్,మార్చి 30( మన వార్త ప్రతినిధి):**సమాజంలో అవినీతి అక్రమాలు జరిగితే వాటిని నిర్మూలించడానికి అవినీతిని అరికట్టడానికి అవినీతి చేసిన వారిని బహిరంగపరచడానికి సమాచార హక్కు చట్టాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తే దీనిని కొంతమంది ఉపయోగించుకొని బ్లాక్ మెయిల్ చేసుకుంటూ లక్షలాది రూపాయలు దండుకుంటున్నారు ఇలాంటి వారిపై జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ కమిషనర్ దృష్టి పెట్టాలని ఆర్టిఐ రాష్ట్ర అధ్యక్షులు దొగ్గలి శ్రీధర్ కోరారు. కొంతమంది కుల సంఘాల నాయకులు , విద్యార్థి సంఘం నాయకులమని చెప్పుకునేవారు విద్యాసంస్థలను టార్గెట్ చేసుకొని వారిని సమాచార హక్కు చట్టం రూపాన ఇబ్బందులకు గురిచేస్తూ లక్షలాది రూపాయలు డిమాండ్ చేస్తున్నారు ఇలాంటి వాటిని అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సమాజంలో అవినీతి జరిగినప్పుడు వాటిని సమాచార హక్కు చట్టం రూపంలో సేకరించి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి వారిపై చర్యలు తీసుకునే విధంగా ప్రయత్నం చేయాలి కానీ దీనిని అడ్డుపెట్టుకొని యాజమాన్యాలను బెదిరిస్తూ లక్షలాది రూపాయలు దండుకుంటున్నారు. ఇదే వ్యాపారంగా చేసుకుంటూ కొంతమంది జీవిస్తున్నారు ఇలాంటి వారిపై జిల్లా అధికారులు దృష్టి పెట్టాలని కోరారు.



## రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడదాం..

**-రాజ్యాంగ పరిరక్షణ వేదిక ప్రతినిధులు...**

**ఎల్లారెడ్డిపేట, మార్చి 30 : (మన వార్తా ప్రతినిధి)**బడుగు బలహీన వర్గాల ఆత్మ భారత రాజ్యాంగమని దాని పరిరక్షణకు అందరం పాటుపడదామని రాజ్యాంగ పరిరక్షణ వేదిక సభ్యులు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఏప్రిల్ ఐదో తేదీన ఎల్లారెడ్డిపేట లయన్స్ క్లబ్బులో రాజ్యాంగ పరిరక్షణ వేదికను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసేందుకు సమావేశం ఏర్పాటు చేయనున్నామని దీనికి మేధావులు, సామాజిక కార్యకర్తలు, బహుజన సంఘాల నాయకులు, మైనారిటీ సంఘాల ప్రతినిధులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమములో పరిరక్షణ వేదిక సభ్యులు బండారి బాల్‌రెడ్డి, పసుల కృష్ణ, నంది కిషన్,మెండె శ్రీనివాస్ యాదవ్ ,సిరిపురం మహేందర్, ఖానాపురం లక్ష్మణ్ మాదిగ , సాహెద్,దండు శ్రీనివాస్ ముదిరాజ్,కంచర్ల రాజు, సింగారం దేవరాజు,ఎడ్ల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సహారా బాధితులకు బేషరతుగా డబ్బులు చెల్లించాలి: సిపిఎం డిమాండ్...

**-బోయిన్పల్లి మండల రెవెన్యూ కార్యాలయం ముందు బాధితులతో కలిసి ధర్నా...**

**బోయిన్పల్లి మండలం మార్చి 30 (మన వార్త )**సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో డబ్బులు డిపాజిట్ చేసిన బాధితులందరికీ ఎలాంటి షరతులు లేకుండా వెంటనే నగదు చెల్లించాలని మండల సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. సోమవారం బోయిన్పల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో సహారా బాధితులు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ మాట్లాడుతూ.. అధిక వడ్డీ వస్తుందని, భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడుతుందని ఈ ప్రాంత ప్రజలు కష్టపడి సంపాదించిన సొమ్మును సహారాలో పొదుపు చేసుకున్నారని తెలిపారు. అయితే 2023లో సహారా అధినేత సుబ్రత రాయ్ మరణం తర్వాత కంపెనీ మూతపడటంతో డిపాజిటర్లు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఏడాదిలోపు డబ్బులు చెల్లించాల్సి ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం అనేక నిబంధనలు, కఠిన షరతులు పెడుతూ బాధితులను ఇబ్బందులకు గురి చేస్తోందని ఆయన విమర్శించారు. ఏళ్ల తరబడి ఆఫీసుల చుట్టూ తిరిగి బాధితులు విసిగిపోయారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బేషరతుగా నగదు వాపస్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాధితులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రామంచ అశోక్, సిపిఎం నాయకులు కుడుకల గిరిబాబు, దూస జనార్ధన్ పాల్గొన్నారు. అలాగే తమకు న్యాయం చేయాలంటూ సహారా బాధితులు వాసాల నరసయ్య, ద్యవ విజయ, పాముల సత్తవ్వ, భీమనాదుని ఆంజనేయులు, మ్యాన్ అంజనేయులు తదితరులు ఈ ధర్నాలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.



## రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడదాం...

**-రాజ్యాంగ పరిరక్షణ వేదిక ప్రతినిధులు...**

**ఎల్లారెడ్డిపేట, మార్చి 30 : (మన వార్తా ప్రతినిధి)**బడుగు బలహీన వర్గాల ఆత్మ భారత రాజ్యాంగమని దాని పరిరక్షణకు అందరం పాటుపడదామని రాజ్యాంగ పరిరక్షణ వేదిక సభ్యులు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఏప్రిల్ ఐదో తేదీన ఎల్లారెడ్డిపేట లయన్స్ క్లబ్బులో రాజ్యాంగ పరిరక్షణ వేదికను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసేందుకు సమావేశం ఏర్పాటు చేయనున్నామని దీనికి మేధావులు, సామాజిక కార్యకర్తలు, బహుజన సంఘాల నాయకులు, మైనారిటీ సంఘాల ప్రతినిధులు హాజరు కావాలని కోరారు. ఇక్కడ రాజ్యాంగ పరిరక్షణ వేదిక సభ్యులు బండారి బాల్‌రెడ్డి, పసుల కృష్ణ, నంది కిషన్, మెండె శ్రీనివాస్ యాదవ్ ,సిరిపురం మహేందర్, ఖానాపురం లక్ష్మణ్ మాదిగ , సాహెద్, దండు శ్రీనివాస్ ముదిరాజ్ , కంచర్ల రాజు, సింగారం దేవరాజు, ఎడ్ల రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.



## జమ్మికుంటలో (ఆర్.పి.లు) వసూళ్ల రాణీలు..!

**- మహిళా సంఘాల రుణాల్లో 'కమీషన్ల' దందా...**

**- లబోదిబో మంటున్న బాధితులు...**

**జమ్మికుంట, మార్చి 30( మన వార్త ప్రతినిధి):** స్వయం సహాయక సంఘాల మహిళలకు అండగా ఉండాల్సిన అధికారులే వారిని నిలువు దోపిడీ చేస్తున్నారు. జమ్మికుంట పట్టణంలోని పలు వార్డుల్లో గ్రూపు రుణాల మంజూరు పేరుతో ఆర్.పి.లు భారీగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు బాధితులు వాపోతున్నారు. బ్యాంకుల నుండి గ్రూపు సభ్యులకు రుణాలు ఇప్పించినందుకు గాను ఆర్.పి.లు ప్రతి లక్ష రూపాయలకు 1,000 రూపాయల చొప్పున కమీషన్ డిమాండ్ చేస్తున్నారు. 5 లక్షల రుణం వస్తే 5,000 రూపాయలు. 20 లక్షల రూపాయల రుణం వస్తే 20,000 రూపాయలు ఇవ్వాలని సభ్యులను వేధిస్తున్నారు. కేవలం పెద్ద రుణాలే కాకుండా, ముద్ర లోన్ల కింద వచ్చే 50,000 రూపాయలకు కూడా ఒక్కొక్కరి నుండి 1,500 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీతాలు రావడం లేదని సాకు, బ్యాంకుల నుండి వచ్చే ప్రతి పైసాలోనూ తమకు వాటా ఉండాలని, తమకు సరైన జీతాలు రావడం లేదని ఆర్.పి.లు బహిరంగంగానే చెబుతున్నట్లు తెలుస్తోంది. "డబ్బులు ఇవ్వకపోతే మీ పేర్లు తీసేస్తాం, వచ్చేసారి మీకు రుణాలు రాకుండా చేస్తాం" అంటూ మహిళలను బెదిరిస్తున్నట్లు సమాచారం. "మేము కూలీ పనులు చేసుకుని కష్టపడి గ్రుపులలో డబ్బులు కడుతున్నాము. కానీ, కమీషన్ల పేరుతో మా దగ్గర ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకోవడం అన్యాయం అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెయ్యి రూపాయలు తీసుకోవాల్సిన చోట 1500 వసూలు చేస్తున్నారు. అధికారులు స్పందించాలి తమ గోడును ఎవరికి చెప్పుకోవాలో తెలియక, ఆర్.పి.లకు భయపడి చాలా మంది మహిళలు ముందుకు రావడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ఈ కమీషన్ల దందాను అరికట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ మహిళలు కోరుతున్నారు. ఈ విషయాన్ని పత్రికల ద్వారా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కరీంనగర్ డి పి ఆర్ ఓ ను కలసిన కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి..



**కరీంనగర్ మార్చి 30 (మన వార్త )**సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో రాజన్న సిరిసిల్ల ఇంచార్జి జిల్లా పౌర సంబంధాల అధికారి జి . లక్ష్మణ్ కుమార్ డి పి ఆర్ ఓ.ని మర్యాదపూర్వకంగా కలిసి ప్రపంచ రంగస్థల దినోత్సవం పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి చిత్రపటం, స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు .అలాగే యెల్ల పోశెట్టి జన్మదిన అభినందన సంచికను అందజేయమైనది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం ఖఖీ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి గాయకులు ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు రంగస్థల కళాకారుల రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల విభాగం అధ్యక్షులు వారాల దేవయ్య గాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ డప్పు నృత్య కళా కారులు.. జిల్లా కోశాధికారి బుర్రి శంకరయ్య రంగస్థల కళాకారుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 205 దరఖాస్తుల రాక...



**రాజన్న సిరిసిల్ల, మార్చి 30 (మన వార్త )**ప్రజావాణిలో అర్జీలు కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్వీకరించి.. పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. మొత్తం 205 అర్జీలు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేశారు. రెవెన్యూ శాఖకు 82, గృహ నిర్మాణ శాఖకు 35, డీఆర్డీఓకు30, జిల్లా పంచాయతీ కార్యాలయానికి 9, ఉపాధి కల్పన అధికారికి -8, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎస్పీ కార్యాలయానికి ఐదు చొప్పున, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి 4, జిల్లా పౌర సరఫరాల శాఖ, జిల్లా వైద్యాధికారి, నీటి పారుదల శాఖ అధికారికి మూడు చొప్పున, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్, డీఎం ఆర్టీసీ సిరిసిల్ల, సెస్ ఎండీకి రెండు చొప్పున, చేనేత అండ్ జౌళి శాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, బీసీ సంక్షేమ అధికారి, జిల్లా విద్యాధికారి, అటవీ శాఖాధికారి, మైనింగ్ అధికారి, జిల్లా ఎక్సైజు అధికారి, యువజన అండ్ స్పోర్ట్స్ అధికారి, ఈడీఎం, జీజీహెచ్ సిరిసిల్ల, సబ్ రిజిస్టార్ సిరిసిల్ల, మెప్మా కార్యాలయానికి ఒకటి చొప్పున రాగా.. వాటిని సంబంధిత కార్యాలయాలకు పంపించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాబాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

## గృహ సముదాయాల బ్లాక్‌లు గుర్తించి సీఎంఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలి

**-హాజరైన కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**రాజన్న సిరిసిల్ల, మార్చి 30 (మన వార్త )**జనగణన-2027కు సంబంధించి గృహ సముదాయాల బ్లాక్‌లు (హౌజ్ లిస్టింగ్ బ్లాక్‌లు) గుర్తించి సీ ఎం ఎస్ ఎస్ (సెన్సస్ మేనేజ్మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టమ్) పోర్టల్‌లో నమోదు చేయాలని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతీ హోలికేరి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతీ హోలికేరి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతీ హోలికేరి మాట్లాడుతూ.. మే 11వ తేదీ నుంచి ప్రారంభం కానున్న జనగణన-2027 కోసం అన్ని జిల్లాల్లో 10 శాతం అధికంగా ఎన్యుమేటర్లు,సూపర్వైజర్లను గుర్తించి నియమించాలని ఆదేశించారు. నియమితులైన సిబ్బంది వివరాలను సీఎంఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు. జనాభా ఆధారంగా రెవెన్యూ గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లను ముందుగా రూపొందించి, వాటి ప్రకారం హౌజ్ లిస్టింగ్ బ్లాక్‌లు సిద్ధం చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి ఇళ్ల వివరాలను సేకరించి హౌజ్ లిస్టింగ్ చేయాలని, పోర్టల్ ద్వారా ఈ ప్రక్రియపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రతి హౌజ్ లిస్టింగ్ బ్లాక్‌లో 700 నుంచి 850 వరకు జనాభా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హౌజ్ లిస్టింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు సమావేశంలో సీపీఓ శ్రీనివాసాచారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం..



**జమ్మికుంట, మార్చి 30(మన వార్త ప్రతినిధి):**మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్ పూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. అసెంబ్లీలో దళిత అగ్రనేత మాజీ ఉప ముఖ్యమంత్రివర్యులు స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి నీ అసెంబ్లీలో తుపాకితో కాల్చి చంపుతానని అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని పాత అంబేద్కర్ చౌరస్తాలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ దళిత కుటుంబంలో జన్మించిన కడియం శ్రీహరి నాలుగు పర్యాయాలు శాసనసభ్యులుగా తెలంగాణ, రాష్ట్ర రెండో ఉప ముఖ్యమంత్రిగా, వరంగల్ ఎంపీగా, ప్రస్తుత స్టేషన్ ఘన్ పూర్ శాసనసభ్యునిగా ఎన్నో దశాబ్దాలుగా ప్రజాసేవకే అంకితమై దళిత గిరిజన అట్టడుగు వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాటాలు చేసిన ఘనత కడియం శ్రీహరికే దక్కిందన్నారు. అలాంటి వ్యక్తిని పట్టుకొని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకొని బేసరత్తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కడియం శ్రీహరి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి శాసనసభ శాశ్వత సభ్యత్వాన్ని రద్దు చేయాలని తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను కోరారు. స్టేషన్ ఘన్ పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి పై అనుచిత వ్యాఖ్యల విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం మైనార్టీ సెల్ చైర్మన్ ఎండి సలీం పాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెంచల శ్రీనివాస్, సిలివేరి రాజమౌళి, గొట్టే ప్రభు దాస్, ఆకినపల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కెరీర్ గైడెన్స్ పై అవగాహన సదస్సు..



**జమ్మికుంట, మార్చి 30( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజి కళాశాలలో టాస్క్ మరియు కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.రమేష్ అధ్యక్షతన కెరీర్ గైడెన్స్ మరియు ఇంటర్వ్యూ నైపుణ్యాలపై ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించడమైంది. ఈ సదస్సుకు పర్సనాలిటీ డెవలప్ మెంట్ మరియు జీవ నైపుణ్యాల శిక్షకులు, సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఫర్ రూరల్ ఎలక్ట్రిఫికేషన్ మినిస్టరీ ఆఫ్ పవర్, కుంటాల శ్రీనివాస్ విషయ నిపుణులుగా హాజరై విద్యార్థులకు డిగ్రీ తర్వాత ఉన్న విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల గూర్చి కూలంకశంగా వివరించి వివిధ వృత్తులకు కావాల్సిన నైపుణ్యాలను ఎలా పెంపొందించుకోవాలో తెలపారు. విద్యార్థులు తమకున్నా అనుమానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమ ముగింపు సమావేశంలో ప్రిన్సిపల్ బి. రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు తాము నేర్చుకున్న విషయాలు అర్థం చేసుకొని, తాము ఎంచుకున్న రంగాల్లో కావాల్సిన సామర్థ్యాలను మెరుగు పరుచుకుంటూ, తమ లక్ష్యాలకు చేరుకొని విజయం సాధించాలని తెలిపారు. విద్యార్థులు ఈ కార్యక్రమం తమకు చాలా ఉపయోగకరంగా, స్ఫూర్తిదాయకంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్ సమన్వయకర్త కె. ఉమాకిరణ్, అకాడమిక్ కోఆర్డికేటర్ రాజేంద్రం, అధ్యాపకులు సి రాజకుమార్, కిరణ్ కుమార్, శ్రీనివాస్, రవి, ఎల్.రవీందర్,రవిప్రకాష్, శ్రీనివాస్ రెడ్డి,మమత, ప్రశాంత్, సాయికుమార్,అరుణ్ రాజ్, స్వప్న,దీన, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారం ధరలు స్థిరం...



**హైదరాబాద్,** బంగారం కొనుగోలు చేయాలని భావిస్తున్న వారికి ఇది కీలక సమాచారం. ఇటీవల అంతర్జాతీయ పరిణామాల ప్రభావంతో భారీ మార్పులు చూసిన బంగారం, వెండి ధరలు ప్రస్తుతం స్థిరంగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా పశ్చిమాసియా ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు, అంతర్జాతీయ ఆర్థిక మార్పులు మార్కెట్‌పై ప్రభావం చూపుతున్నాయి. గత కొన్ని రోజులుగా బంగారం ధరలు ఒకసారి తగ్గి, తర్వాత మళ్లీ పెరిగిన విషయం తెలిసిందే. అయితే ఈ రోజు మార్కెట్‌లో మాత్రం పెద్దగా మార్పులు లేకుండా స్థిరంగా కొనసాగుతున్నాయి. ఇది కొనుగోలుదారులకు కొంత ఊరటనిచ్చే అంశంగా భావిస్తున్నారు. భారతీయులకు బంగారం అంటే ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ముఖ్యంగా పెళ్లిళ్లు, పండగలు, శుభకార్యాల సమయంలో బంగారం కొనుగోలు చేయడం సంప్రదాయంగా కొనసాగుతోంది. అందువల్ల పెళ్లిళ్ల సీజన్‌లో బంగారం డిమాండ్ మరింత పెరుగుతుంది. ఇదే సమయంలో అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, క్రూడాయిల్ ధరల పెరుగుదల, డాలర్ బలపడటం వంటి అంశాలు బంగారం ధరలపై ప్రభావం చూపుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రస్తుతం బంగారం ధర ఔన్సుకు సుమారు 4470 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇది గత రోజు కంటే స్వల్పంగా తగ్గినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. అలాగే వెండి ధర కూడా కొద్దిగా తగ్గి ఔన్సుకు సుమారు 69 డాలర్ల వద్ద ఉంది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 22 క్యారెట్ల బంగారం తులం ధర ప్రస్తుతం సుమారు ₹1,35,750 వద్ద కొనసాగుతోంది. 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర 10 గ్రాములకు ₹1,48,090గా ఉంది. గత రెండు రోజుల్లో ధరలు పెరిగినప్పటికీ ప్రస్తుతం స్థిరంగా కొనసాగడం గమనార్హం. ఇక వెండి ధరలు కూడా స్థిరంగా ఉన్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో వెండి కిలో ధర సుమారు ₹2.50 లక్షల వద్ద ట్రేడవుతోంది. ఇటీవల భారీగా పడిపోయిన వెండి ధరలు తిరిగి కొంత పెరిగి ఇప్పుడు స్థిరంగా నిలిచాయి. భవిష్యత్తులో ధరలపై నిపుణులు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. క్రూడాయిల్ ధరలు పెరుగుతున్న నేపథ్యంలో, బంగారం ధరలు మళ్లీ పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అందువల్ల పెట్టుబడిదారులు, కొనుగోలుదారులు మార్కెట్ పరిస్థితులను గమనిస్తూ నిర్ణయం తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

# ‘స్పిరిట్’లో విలన్‌గా వివేక్ ఒబెరాయ్

## ఆసక్తి పెంచిన వ్యాఖ్యలు





**హైదరాబాద్,** పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం ‘స్పిరిట్’పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ కీలకమైన విలన్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో వివేక్ ఒబెరాయ్ ఈ సినిమా గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన పాత్ర గురించి మాట్లాడుతూ, “ఇంకా చాలా మిగిలే ఉంది” అనే అర్థం వచ్చేలా “పిక్చర్ అభీ బాకీ హై” అంటూ స్పందించారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సినిమాపై మరింత హైప్‌ను పెంచుతున్నాయి. ఒక విలేకరి ప్రశ్నిస్తూ.. ఇటీవల కొన్ని సినిమాల్లో విలన్లుగా నటించిన నటులు బలమైన తిరిగి ప్రవేశం సాధించారని గుర్తుచేసి, మీరు కూడా ‘స్పిరిట్’తో అలాంటి రీ-ఎంట్రీ ఇస్తారా అని అడిగారు. దీనికి స్పందించిన వివేక్ ఒబెరాయ్ తన పాత్ర కోసం చాలా కష్టపడుతున్నానని, పూర్తి నిబద్ధతతో పనిచేస్తున్నానని తెలిపారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా సినిమాల్లో పాత్రలు ఎంత బలంగా, భావోద్వేగాలతో నిండి ఉంటాయో తెలిసిందే. అలాంటి దర్శకుడి చేతిలో తన పాత్ర మరింత ప్రత్యేకంగా మారుతుందని వివేక్ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. ఇప్పటికే ప్రభాస్ అభిమానులు ఈ సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. వివేక్ ఒబెరాయ్ కామెంట్స్‌తో ఆ అంచనాలు మరింత పెరిగాయి. ‘స్పిరిట్’లో విలన్ పాత్ర కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# రంగమ్మత్త పాత్ర మిస్ చేసిన రాశి



**హైదరాబాద్,** టాలీవుడ్‌లో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన ‘రంగస్థలం’ సినిమా రామ్ చరణ్ కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచింది. దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన ఈ చిత్రంలో చరణ్ ‘చిట్టిబాబు’ పాత్రలో అద్భుతంగా నటించి ప్రేక్షకులను మెప్పించారు. ఈ సినిమాలోని ప్రతి పాత్రకూ ప్రత్యేక గుర్తింపు లభించగా, ముఖ్యంగా ‘రంగమ్మత్త’ పాత్రకు విశేష స్పందన వచ్చింది. ఈ పాత్రలో అనసూయ నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. అయితే ఆశ్చర్యకర విషయం ఏమిటంటే, మొదట ఈ పాత్ర కోసం మరో హీరోయిన్‌ను సంప్రదించినట్లు తాజాగా బయటపడింది. ఆ నటి మరెవరో కాదు సీనియర్ హీరోయిన్ రాశి. సుకుమార్ ముందుగా రంగమ్మత్త పాత్ర కోసం రాశిని ఎంపిక చేయాలని భావించారని సమాచారం. కానీ ఆ పాత్రలో ప్రేక్షకులు తనను ఎలా స్వీకరిస్తారో అనుమానంతో ఆమె ఈ అవకాశాన్ని తిరస్కరించినట్లు రాశి స్వయంగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. రంగమ్మత్త పాత్ర కొంచెం రఫ్‌గా ఉంటుందని, తాను ఎక్కువగా సానుభూతి పాత్రలకు సరిపోతానని భావించి ఆ పాత్ర చేయలేనని చెప్పినట్లు తెలిపారు. అలా రాశి వదులుకున్న ఈ పాత్ర చివరకు అనసూయకు దక్కింది. అనసూయ తన నటనతో ఆ పాత్రకు ప్రాణం పోసి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాతో ఆమెకు నటిగా మంచి గుర్తింపు రావడంతో పాటు, వరుస అవకాశాలు కూడా దక్కాయి. ఇప్పుడు ఈ విషయం తెలిసిన అభిమానులు, రాశి ఆ పాత్ర చేసినా బాగుండేదని, ఆమె కెరీర్‌కు మరో మలుపు వచ్చేదని సోషల్ మీడియాలో అభిప్రాయపడుతున్నారు.

# ఏకంగా 10 రికార్డులపై కన్నేశావా..




**జైపూర్,** ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభంతోనే 15 ఏళ్ల యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీపై క్రికెట్ ప్రపంచం మొత్తం దృష్టి కేంద్రీకృతమైంది. రాజస్థాన్ జట్టు తరఫున బరిలోకి దిగుతున్న ఈ చిన్న వయస్కుడు తన ప్రతిభతోనే కాకుండా భారీ లక్ష్యాలతో కూడా చర్చనీయాంశంగా మారుతున్నాడు. తొలి మ్యాచ్ నుంచే తన ప్రతిభను నిరూపించుకోవాలని సిద్ధమవుతున్న ఈ యువ సంచలనం ముందున్న సవాళ్లు కూడా అంతే పెద్దవిగా ఉన్నాయి. ఈ సీజన్‌లో రాజస్థాన్ జట్టుకు టైటిల్ అందించడం తన ప్రధాన లక్ష్యమని ఇప్పటికే వైభవ్ స్పష్టం చేశాడు. 2008 తర్వాత ఈ జట్టు మరోసారి కప్పు గెలవకపోవడంతో, ఆ నిరీక్షణను ముగించాలనే బాధ్యత తనపై ఉందని భావిస్తున్నాడు. వ్యక్తిగత రికార్డుల విషయంలో కూడా వైభవ్ పెద్ద లక్ష్యాలే పెట్టుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక స్కోరు చేసిన రికార్డు ప్రస్తుతం క్రిస్ గేల్ పేరిట ఉంది. ఆ రికార్డును అధిగమించడమే తన లక్ష్యమని వైభవ్ తెలిపిన విషయం సంచలనంగా మారింది. అలాగే ఒకే ఓవర్‌లో ఆరు సిక్సర్లు కొట్టడం, ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు నమోదు చేయడం వంటి క్లిష్టమైన సవాళ్లను కూడా లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఇక వేగవంతమైన సెంచరీ రికార్డు కూడా వైభవ్ దృష్టిలో ఉంది. ప్రస్తుతం ఈ రికార్డు క్రిస్ గేల్ పేరిట ఉండగా, దాన్ని బద్దలు కొట్టాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాడు. అదేవిధంగా సీజన్ ముగిసే సమయానికి అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచి ఆరెంజ్ క్యాప్ గెలవాలని కూడా భావిస్తున్నాడు. టీనేజర్‌గా అత్యధిక పరుగులు చేసిన రికార్డు ప్రస్తుతం పృథ్వీ షా పేరిట ఉంది. ఈ సీజన్‌లో మరికొన్ని వందల పరుగులు సాధిస్తే ఆ రికార్డును కూడా తన ఖాతాలో వేసుకునే అవకాశం ఉంది. అదే సమయంలో ఒకే సీజన్‌లో అత్యధిక శతకాలు చేసిన విరాట్ కోహ్లీ, జోస్ బట్లర్ రికార్డులను కూడా అధిగమించాలనే పట్టుదలతో ఉన్నాడు. అంతేకాకుండా ఒక సీజన్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన రికార్డు కూడా అతని లక్ష్యాల్లో ఒకటి. ఇప్పటికే తన దూకుడు ఆటతో అందరినీ ఆకట్టుకున్న వైభవ్, ఈ రికార్డులన్నింటినీ ఛేదించగలడా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. మొత్తంగా చూస్తే, చిన్న వయస్సులోనే పెద్ద కలలతో బరిలోకి దిగుతున్న వైభవ్ సూర్యవంశీ ఈ ఐపీఎల్ సీజన్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలవడం ఖాయం. అతని ప్రదర్శనపై అభిమానులతో పాటు క్రికెట్ నిపుణులందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# జియో కీలక నిర్ణయం బంగ్లాదేశ్‌లో ఐపీఎల్ ప్రసారాలు లేనట్లే!




**న్యూఢిల్లీ,** భారత క్రికెట్ అభిమానులకు షాక్ ఇచ్చే విధంగా కీలక పరిణామం చోటుచేసుకుంది. జియోస్టార్ సంస్థ బంగ్లాదేశ్‌లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రసారాల ఒప్పందాన్ని రద్దు చేసింది. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని సమాచారం. బంగ్లాదేశ్ బ్రాడ్‌కాస్టర్ టీస్పోర్ట్స్‌తో కుదుర్చుకున్న ఒప్పందాన్ని జియోస్టార్ రద్దు చేస్తూ లేఖ పంపినట్లు తెలిసింది. దీంతో ఆ దేశంలో ఐపీఎల్ మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రసారాలు నిలిచిపోనున్నాయి. ఈ నిర్ణయం వెనుక భారత్-బంగ్లాదేశ్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఒక కారణంగా భావిస్తున్నారు. ఇటీవల బంగ్లాదేశ్ ఆటగాడు ముస్తాఫిజుర్ రెహమాన్‌ను ఐపీఎల్ నుంచి తప్పించడంపై అక్కడి ప్రభుత్వం స్పందిస్తూ ప్రసారాలపై నిషేధం విధించిన విషయం తెలిసిందే. అయితే ఆ నిషేధంపై పునరాలోచన చేస్తున్నట్లు సంకేతాలు వచ్చినప్పటికీ, జియో ముందుగానే ఒప్పందాన్ని రద్దు చేయడం గమనార్హం. ఇక ఆర్థిక కారణాలు కూడా ఈ నిర్ణయంలో కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. ఒప్పందం ప్రకారం చెల్లింపులు సమయానికి జరగకపోవడం వల్ల భాగస్వామ్య సంస్థపై అసంతృప్తి పెరిగినట్లు తెలుస్తోంది. దీంతో ఒప్పందాన్ని కొనసాగించడం సాధ్యం కాదని జియో నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ రద్దు ప్రభావం మహిళల ప్రీమియర్ లీగ్ ప్రసారాలపై కూడా పడనుంది. దీంతో బంగ్లాదేశ్ ప్రేక్షకులు ఆ టోర్నీలను కూడా చూడలేని పరిస్థితి ఏర్పడింది. ప్రపంచంలో అత్యంత ప్రాచుర్యం పొందిన క్రికెట్ లీగ్‌లలో ఒకటైన ఐపీఎల్‌కు బంగ్లాదేశ్‌లో భారీ అభిమాన వర్గం ఉంది. ప్రతి సీజన్‌లో అక్కడి ప్రేక్షకులు మ్యాచ్‌లను ఆసక్తిగా వీక్షిస్తుంటారు. ఈ నేపథ్యంలో ప్రసారాలు నిలిచిపోవడం అభిమానులకు పెద్ద నిరాశగా మారే అవకాశముంది. ఇప్పటికే 2027 వరకు ఉన్న ప్రసార హక్కులు రద్దు కావడంతో, భవిష్యత్తులో కొత్త ఒప్పందం కుదురుతుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. మొత్తంగా ఈ నిర్ణయం క్రీడా, వాణిజ్య రంగాల్లో చర్చనీయాంశంగా మారింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, Mahabubabad, Warangal,Hydrabad, TELANGANA-506101.Published at Jammikunta,**KARIMNAGAR**,TELANGANA. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com